


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 105 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప ఆదివారం 21 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :105 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA SUN 21 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృదికి బాటలు వేస్తాయి

- అనకాపల్లిలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలుకు నిర్ణయం
- వ్యక్తిగత శుభ్రత, ఆత్మవిశ్వాసం పెంచడమే కార్యక్రమ లక్ష్యం
- పార్వతీపురం మన్యం కలెక్టర్ ఆలోచనను ప్రశంసించిన ముఖ్యమంత్రి
- త్వరలో 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటన



పెన్ పవర్ డెస్క్:చిన్న చిన్న ఆలోచనలు ఒక్కోసారి అభివృద్ధికి, గొప్ప మార్పులకు బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని ఆలోచనలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయని, 'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కార్నర్'ను సీఎం పరిశీలించి, విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు కానుందని చంద్రబాబు ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక అధికారి చొరవతో మొదలైన మంచి పనిని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా రావాలి. చక్కగా తల దువ్వుకోవడం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి మంచి అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఈ ముస్తాబు కార్యక్రమానికి అదనంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. దీనివల్ల

వివరాలు 2లో..



## జగన్ బర్త్‌డే ఫ్లెక్సీలో కేసీఆర్, కేటీఆర్..

- తాడేపల్లిలో వైరల్ అవుతున్న కటౌట్!
- నేడు వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు
- సమరశంఖం పూరిస్తున్న జగన్‌తో పాటు కేసీఆర్, కేటీఆర్ చిత్రాలు

పెన్ పవర్ డెస్క్:అధికారం పోయినప్పటికీ చెక్కుచెదరని స్నేహంవైసీపీ అధినేత జగన్ నేడు పుట్టినరో జును జరుపుకోబోతున్నారు. ఈ సందర్భం గా ఆయన నివాసం

వివరాలు 2లో..

## మీ చాప్టర్ క్లోజ్... జగన్ రెడ్డి ఇంకా భ్రమలోనే బతుకుతున్నారు



- పీపీపీపై జగన్‌ది ద్వంద్వ వైఖరని మంత్రి సవిత విమర్శ
- ఢిల్లీలో ఎంపీల మద్దతు, ఇక్కడ గల్లీ రాజకీయాలని ఎద్దేవా
- కోడి కత్తి, గులకరాయి డ్రామాల్లాగే సంతకాల డ్రామా అని ఫైర్
- మెడికల్ కాలేజీలను పీపీపీలోనే పూర్తి చేస్తామని స్పష్టీకరణ
- అభివృద్ధికి అడ్డుపడితే రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోతారని హెచ్చరిక

వివరాలు 2లో..




## పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది

- 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన పవన్ కల్యాణ్
- ఉభయ గోదావరి జిల్లాలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- పవన్ కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక అభినందనలు
- లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చే దిశగా ముందడుగు వేసింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా ప్రజల దాహార్తి తీర్చడానికి కృషి చేయనున్నారు. ఈ కార్యక్రమంపై రాష్ట్ర ఐటీ, మానవ

వివరాలు 2లో..







## జగన్ ఆ రిస్క్ తీసుకుంటారా? అందులో నిజమెంత?

వైసీపీ అధినేత జగన్ అనేక మంది నాయకులను వచ్చే ఎన్నికలలో పక్కన పెట్టేస్తారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా కొడాలి నాని, ఆర్కే రోజా, ఆళ్ల రామకృషా?రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విడదల రజని ఇలా అనేక మంది నేతలకు ఈ సారి నియోజకవర్గాలను మార్చుడమో... లేక పక్కన పెట్టడమో చేస్తారన్న ప్రచారం ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తుంది. చాలా నియోజకవర్గాల్లో జగన్ సీనియర్ నేతలకు ప్రత్యామ్నాయంగా యువ నేతల కోసం చూస్తున్నారని అంటున్నారు. అందులో నిజమెంత అన్నది మాత్రం వైసీపీ నేతలు చెప్పకపోయినా.. 2029 ఎన్నికల్లో మాత్రం జగన్ అలాంటి సాహసం చేయకపోవచ్చన్న అభిప్రాయం మాత్రం బలంగా పార్టీ లోనే వినపడుతుంది.

**మొన్నటిఎన్నికల్లోనే...**

2024 ఎన్నికల్లోనే మంత్రులను, ముఖ్యమైన నేతలను నియోజకవర్గాలను మార్చి జగన్ చేతులు కాల్చుకున్నారు. ఈసారి కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నగిరి నియోజకవర్గానికి, ఆళ్ల రామక ృషా?రెడ్డిని సత్తెనపల్లికి, విడదల రజనీని రేపల్లెకు పంపాలని దాదాపు డిసైడ్ అయ్యారన్న ప్రచారం ఉంది. ఇక ఆర్కే రోజాకు ఈసారి ఎక్కడా సీటు ఇవ్వకుండా అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీ ఇస్తారంటున్నారు.ఇందులో నిజం లేదని చెబుతున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆ యా నియోజకర్గాల్లో ఆ నేతలు విపరీతంగా పార్టీ కోసం పనిచేస్తున్నారు. కొత్త నాయకత్వం వస్తే మళ్లీ రెండు గ్రూపులవుతాయి. అందువల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పైగా ఈ నేతల వల్ల పార్టీకి నష్టమేమీ లేదని, అటువంటి వారిని ఎందుకు తప్పిస్తారన్న ప్రశ్న ఎదురవుతుంది.

**కావాలనే ప్రచారమా?**

వైసీపీని బద్నాం చేయడానికి కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దంటూ నేతలకు వైఎస్ జగన్ ఇటీవల వారికే స్పష్టత ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గాల్లో కష్టపడి పనిచేయాలని, ప్రజాసమస్యలపై స్పందిస్తూ ఆందోళనకు దిగాలని జగన్ వారికి సూచించినట్లు సమాచారం. క్యాడర్ ను కూడా కాపాడుకుంటూ ప్రజల పక్షాన నిలస్తే టిక్కెట్ అదే వస్తుందని జగన్ చెబుతుండటంతో వారికి భరోసా వస్తుందట. పెద్దిరెడ్డినే తీసుకుంటే ఆయన తన నియోజకవర్గమైన పుంగనూరును వదిలపెట్టి బయటకు వచ్చే ప్రసక్తి ఉండదని చెబుతున్నారు. అలాగే కొడాలి నానిని మించిన నేత గుడివాడలో దొరకడం కూడా వైసీపీకి కష్టమే అవుతుందని, అందువల్ల జగన్ ఆ రిస్క్ ఎందుకు తీసుకుంటారన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నటాక్.

## చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృద్దికి బాటలు వేస్తాయి

- మొదటి పేజి తరువాయి

విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ పెరగడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా అలవడతాయి" అని వివరించారు.రాష్ట్రంలోని 75 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. "మీరంతా రాష్ట్రానికి గొప్ప ఆస్తి. అందుకే అమ్మకు వందనం ద్వారా ఆర్థిక సాయం, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నాం. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చిన్నతనం నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా నాలెడ్జ్ ఎకానమీలో భాగం కావాలి" అని ఆకాంక్షించారు.త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మంత్రులందరూ కృషి చేస్తున్నారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మీ చాప్టర్ క్లోజ్... జగన్ రెడ్డి ఇంకా భ్రమలోనే బతుకుతున్నారు

మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'డైవర్షన్' రాజకీయాలకు తెరలేపుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీల విషయంలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంపై వైసీపీది ద్వంద్వ వైఖరని, వారి ఎంపీలు ఢిల్లీలో మద్దతుగా సంతకాలు పెట్టి, ఇక్కడ గల్లీలో జగన్ డ్రామాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. శనివారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు.గతంలో కోడికత్తి, గులకరాయి డ్రామాలతో ప్రజలను మోసం చేసిన జగన్, ఇప్పుడు 'కోటి సంతకాలు' అంటూ కొత్త నాటకం మొదలుపెట్టారని సవిత ఎద్దేవా చేశారు. "ప్రజలు మీ నాటకాలను గ్రహించి, మిమ్మల్ని రాజకీయాల నుంచి డైవర్షన్ చేసి ఇంటికి పంపారు. చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మేం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం" అని ఆమె అన్నారు. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్, వాటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఖర్చు చేసింది సున్నా అని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన రూ.1,550 కోట్ల నిధులతోనే పనులు మొదలుపెట్టి మధ్యలో వదిలేశారని, దీనిపై త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రి పూర్తి లెక్కలతో వాస్తవాలు బయటపెడతారని తెలిపారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలను పూర్తి చేయాలని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని సవిత స్పష్టం చేశారు. "ప్రజలకు మంచి జరుగుతుంటే దానిపై కూడా విషం చిమ్మడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. పీపీపీ విధానం ఇతర రాష్ట్రాల్లో ఎలా విజయవంతమైందో మీకు తెలిసినా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు చేస్తున్నారు" అని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడం, ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాసి అప్పులు పుట్టకుండా చేయడం వంటి చర్యలతో జగన్ 'ఆంధ్రప్రదేశ్ ద్రోహి'గా మారుతున్నారని ఆమె హెచ్చరించారు. "మీ సొంత తల్లి, చెల్లి కూడా మిమ్మల్ని నమ్మని పరిస్థితి ఉందంటే మీ వ్యక్తిత్వం ఏంటో ప్రజలు అర్థం చేసుకున్నారు" అని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి సవిత వివరించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు, మంత్రి లోకేశ్ విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నారని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. "మీరు ప్రజావేదికను కూల్చి, పోలవరాన్ని పాడుబెట్టి, టిడ్కో ఇళ్లను గాలికి వదిలేశారు. కానీ మేము వాటిని పూర్తి చేసి ప్రజలకు అందిస్తున్నాం. ప్రజల సొమ్ముతో మొదలుపెట్టిన ఏ ప్రాజెక్టునైనా పూర్తి చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు."ముప్పై ఏళ్లు నేనే సీఎం అని విర్రవీగిన మీకు, ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదంటే మీ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోండి. మీ చాప్టర్ క్లోజ్ అయిపోయింది. ఇప్పటికైనా భ్రమల నుంచి బయటకు వచ్చి, అభివృద్ధికి సలహాలు ఇవ్వండి. మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో పూర్తి చేసి తీరుతాం. పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడమే మా లక్ష్యం" అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది

వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు.అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు.జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

# పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది

- మొదటి పేజి తరువాయి

వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మంత్రి లోకేశ్ శుభాకాంక్షలపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పారు."ప్రజలందరికీ రోజుకు కనీసం 55 లీటర్ల సురక్షిత త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం ద్వారా, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల దాహార్తి తీర్చే ఈ 'అమరజీవి జలధార ప్రాజెక్ట్' పట్ల అభినందనలు తెలియజేసినందుకు మిత్రుడు, సహచర మంత్రివర్యుడు నారా లోకేశ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారిని నిరంతరం స్మరించుకునేలా మధ్యాహ్న భోజన పథకానికి నామకరణం చేసినందుకు, ఆవిడ జన్మించిన గోదావరి నేల నుంచి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్ లో స్పందించారు.

## ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదు...

# దీనిని ఆ దేశాలు గుర్తించాలి

అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదని, ఈ విషయాన్ని శక్తిమంతమైన దేశాలు గుర్తించాలని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. శక్తిమంతమైన దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. మహారాష్ట్రలోని పుణేలో సింబయోసిస్ ఇంటర్నేషనల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు.ప్రపంచీకరణ మన ఆలోచన విధానంలో, పని విధానంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, అనేక అధికార కేంద్రాలు ఉద్భవించాయని మంత్రి పేర్కొన్నారు. అధికారం అనే పదానికి ఎన్నో అర్థాలు ఉంటాయని వ్యాఖ్యానించారు.వాణిజ్యం, మిలిటరీ, ఇంధనం, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా ఇవి మారుతుంటాయని అన్నారు. ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రపంచాధిపత్యం కలిగిన దేశాలు గుర్తించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రపంచ దేశాల మధ్య సహజమైన పోటీ ఉంటుందని వ్యాఖ్యానించారు. భారత్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు తయారీ రంగంలో దూసుకెళ్లాల్సిన అవశ్యకతను ఆయన గుర్తు చేశారు.

## బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా మాట్లాడిన మోదీ..

# మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు

పశ్చిమ బెంగాల్‌లోని నాడియా లో జరిగిన ర్యాలీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పొగమంచు కారణంగా ర్యాలీ ప్రాంతానికి చేరుకోలేక పోయిన ఆయన, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికార టీఎంసీ ప్రభుత్వం బెంగాల్‌లో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని అన్నారు.మమతా బెనర్జీ పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ దుయ్యబట్టారు. ఇటువంటి మహా జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.తృణమూల్ నేతలు, ఆ పార్టీ బీజేపీని ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం తాము ఎప్పుడూ ఆపబోమని ఆయన స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA)పై కేంద్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం బుల్డోజర్ నడుపుతోందని ఆమె శనివారం ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పంచుకున్నారు. రెండు రోజుల క్రితం పార్లమెంటులో వీబీ-జీ రామ్ జీ బిల్లు 2025ను ఆమోదించిన నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిన విషయాన్ని సోనియా గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని ఆమె పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు.అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని సోనియా ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు."20 ఏళ్ల క్రితం ఈ చట్టం కోసం నేను పోరాడాను. ఇప్పుడు ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కూడా నేను కట్టుబడి ఉన్నాను" అని సోనియా ఉద్ఘాటించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# అమరావతిలో జెన్ జీ పోస్టాఫీసు ప్రారంభించిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని

ఇండియా పోస్టు ఆధునికీకరణ దిశగా మరో కీలక అడుగు పడింది. అమరావతిలోని వీఐటీ-ఏపీ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'జెన్ జెడ్' సబ్ పోస్టాఫీస్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా క్యాంపస్‌లలో పోస్టల్ వ్యవస్థను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా ఈ కొత్త పోస్టాఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (చీ×ఱ) సహకారంతో ప్రత్యేకంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఈ పోస్టాఫీస్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ ఆధునిక సబ్ పోస్టాఫీస్ ద్వారా క్యాంపస్‌లోని వేలాది మంది విద్యార్థులకు వేగవంతమైన, సమగ్రమైన సేవలు అందుతాయని వివరించారు. కేవలం విద్యార్థులకే కాకుండా, దీని పరిధిలోని ఐదు బ్రాంచ్ పోస్టాఫీస్‌లకు కూడా ఇది సేవలు అందిస్తుందని పేర్కొన్నారు.డిజిటల్ తరం అవసరాలకు అనుగుణంగా ఇండియా పోస్టును పునరావిష్కరించే ప్రయత్నంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఇండియా పోస్టు నిబద్ధతను, ఆధునిక సేవలను ప్రతిబింబిస్తోందని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

## జగన్ బర్త్‌డే ఫ్లెక్సీలో కేసీఆర్, కేటీఆర్..

- మొదటి పేజి తరువాయి

ఉండే తాడేపల్లిలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిలో ఓ కటౌట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఈ కటౌట్‌లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ కనిపించడమే దీనికి కారణం.జగన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో జగన్ సమరశంఖం పూరిస్తుండగా, ఆయన వెనుక కేసీఆర్, కేటీఆర్ చిరునవ్వులు చిందిస్తున్నట్లుగా ఉంది. ఈ అనూహ్యమైన కాంబినేషన్ చూసిన స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.2019లో జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కేసీఆర్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. చంద్రబాబు వీరికి ఉమ్మడి రాజకీయ ప్రత్యర్థి కావడంతో ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరికొకరు సహకరించుకున్నారు. జగన్ ప్రమాణ స్వీకారానికి కేసీఆర్ హాజరుకావడం, ఇటీవలే కేసీఆర్‌కు హిప్ సర్జరీ జరిగినప్పుడు జగన్ స్వయంగా హైదరాబాద్ వెళ్లి పరామర్శించడం వారి మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుంది.

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం.. మరింత జాప్యం!

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ కావడంతో, దశాబ్దాలుగా సాగుతున్న విచారణ మరింత ఆలస్యం కానుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయమూర్తిగా ఉన్న రఘురాం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త న్యాయమూర్తిగా పట్టాభిరామారావును నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుత న్యాయమూర్తి ఈ నెల 22వ తేదీ తర్వాత రిలీవ్ కానుండగా, 29వ తేదీలోపు కొత్త న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో కొత్తగా బాధ్యతలు చేపట్టే న్యాయమూర్తి కేసును మళ్లీ మొదటి నుంచి అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఇది విచారణ ప్రక్రియపై ప్రభావం చూపిస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.గతంలో కూడా పలుమార్లు న్యాయమూర్తులు మారడం వల్ల జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ముందుకు సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ కేసులో దాఖలైన డిశ్చార్జ్ పిటిషన్ల విచారణే ఇంకా పూర్తికాలేదు. ప్రధాన కేసు ట్రయల్ దశకు వెళ్లకుండా ఈ పిటిషన్లు అడ్డంకిగా ఉన్నాయని, వ్యూహాత్మకంగానే కేసులో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ కేసును వేగంగా విచారించి తీర్పు వెల్లడించాలని గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆచరణలో అవి అమలు కావడం లేదు. తాజా పరిణామంతో విచారణ ఎప్పుడు పూర్తవుతుందనే అంశంపై మళ్లీ అనిశ్చితి నెలకొంది. కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే న్యాయమూర్తి అయినా విచారణను వేగవంతం చేస్తారా? లేదా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు
రాయలసీమ
వై.ఎస్. ఆర్. కడప । కర్నూలు । అనంతపురం
అన్నమయ్య జిల్లా । నంద్యాల । సత్యసాయి జిల్లా

## (ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం

. కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 20ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం నందు డోర్ డెలివరీ మాసోత్సవాలను ఈనెల 20 నుంచి జనవరి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్టు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్) యం కల్పన తెలిపారు. ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ ద్వారా 84 ప్రధాన నగరాల్లో, పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధిలో ఒక కేజీ నుంచి 50 కేజీల వరకు పార్సిల్‌ను డోర్ డెలివరీ చేయనున్నామన్నారు. ఆర్టీసీ నందు తక్కువ ధరతో అతివేగంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుస్తామని ఆమె తెలిపారు . క్రిస్టమస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగలకు గ్రీటింగ్ కార్డులు, బహుమానాలు, తినుబండారాలు పంపేవారు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) బి మల్లికార్జున, సూపెర్వైసర్లు రత్నం, సిహెచ్ మాలకొండయ్య, డి రవిప్రకాష్, సత్యానందం, ఉద్యోగ సంఘ నాయకులు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కేవీ రమణయ్య, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు




# అటల్ బిహారీ వాజపేయి జీవితం ఎంతోమంది నేతలకు ఆదర్శ ప్రాయంగా నిలిచింది...

పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 20.
బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన అరండల్ పేటలోని యోగి భవన్ నందు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి విచ్చేశారుబీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..అటల్ బీహారి వాజపేయ్ వందవ శతజయంతి సందర్భంగా బస్సు యాత్ర ప్రారంభించాము.
ప్రతి జిల్లా హెడ్ కోటర్స్ నందు వాజపేయి విగ్రహ ఆవిష్కరణ చేస్తున్నాము. ఈనెల 25వ తేదీ బస్సు యాత్ర అమరావతి రాజధానిలో విగ్రహావిష్కరణ బహిరంగ సభ తో ముగింపు జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీజేపీ జాతీయ నాయకులు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ మంత్రివర్యులు సత్య కుమార్ కూటమి ప్రధాన నేతలు పాల్గొంటారు.మాజీప్రధాని అటల్ బీహారి వాజపేయ్ విగ్రహం కోసం రాజధాని అమరావతిలో రెండూఎకరాల స్థలం లో అటల్ వనం పేరు తో పదమూడు అడుగుల విగ్రహాన్నినిర్మాణం చేస్తాము. అటల్ జీవితం రాజకీయాల్లో అనేక ప్రత్యేక ప్రణాళికలు అవలంభించి రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందారు.భారతదేశంలో బిజెపి పార్టీకి ప్రత్యేక గుర్తింపు తెచ్చి అభివృద్ధి ఫలాలు పేదలకు అందేవరకు పాలనా ఫలాలు అందించారు.
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకపాలన తో భారతదేశం చిన్నభిన్నాం చేస్తుంటే ఆనాడే ముందు చూపుతో బీజేపీ పార్టీకి గట్టి పునాదులు వేశారు.భారతీయులకు విద్యా విజ్ఞానంలో ప్రపంచ వ్యాప్తంగా ఎలాంటి శక్తి ఉందొ నిరూపించారు. అటల్ జీ ఒక సమర్ధవంతమైన నేతగా పని చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు.
భారత ప్రజలు ఎంతో శక్తి వంతులని తెలిపేందుకు ఫోక్రాన్ అణు పరీక్షలు నిర్వహించారు.బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ..భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నాము.
అటల్, మోడీ సుపరిపాల నినాదంతో రాష్ట్ర అధ్యక్షులు పివీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో బస్సుయాత్ర ప్రారంభమైంది.
అమరావతి రాజధాని లో అటల్ జీ స్మృతివనం ఏర్పాటు చేయటం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రానున్నారు.
ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలి.
అటల్ బిహారీ వాజపేయి జీవితం ఎంతోమంది నేతలకు ఆదర్శ



ప్రాయంగా నిలిచింది.భారత దేశ పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.ఈవిలేఖరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ తోట శ్రీనివాస్ దేసు సత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకులు కంతేటి బ్రహ్మయ్య హర్ష జితేంద్ర గుప్తా తదితరులు పాల్గొన్నారు

# పోలియో బూత్‌కు తీసుకురండి రెండు చుక్కలు వేయించండి 21న పల్స్ పోలియో కార్యక్రమం..

### -కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా...

పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 20.
గుంటూరు, డిసెంబరు 20 : పోలియో బూత్ కు చిన్నారులను తీసుకురండి... రెండు పోలియో చుక్కలు వేయించండి అని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈ నెల 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం ర్యాలీకి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లాలో ఇందులో ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు 2,14,981 మంది ఉన్నారని తెలిపారు. 2,57,980 డోసులు, 12,899 వాయల్ లు సిద్ధం చేశామని వివరించారు. 784 రిస్క్ ప్రాంతాలు గుర్తించమని, 958 పోలియో బూత్ లు, 16 ట్రాన్సిట్ పాయింట్లు, 6 బఫర్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 104 రూట్ లు, 72 మొబైల్ టీమ్ లు, 4,090 వ్యాక్సినేటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. మొత్తం 4,406 మంది వైద్య, విద్యా శాఖ సిబ్బంది ఇందులో పాల్గొంటున్నారని చెప్పారు. పోలియో చుక్కలు వేసిన తరువాత మూడు రోజులు ఇంటింటి పర్యవేక్షణ చేసి చుక్కలు వేయని పిల్లలను గుర్తించి, వేయడం జరుగుతుందని., గుంటూరు పట్టణంలో నాలుగవ రోజు కూడా చేపడతామని తెలిపారు. రెండు చుక్కలు నిండు ప్రాణాలు జీవితాంతం కాపాడతాయని అన్నారు. ఇటుక బట్టీలు, వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ ప్రదేశాలు, సంచార జాతులు, తదితర వర్గాల పట్ల దృష్టి సారించాలని ఆదేశించినట్లు చెప్పారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, వివిధ కూడళ్లలో పోలియో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ, విద్యా శాఖ, మునిసిపల్, డి.ఆర్.డి.ఏ, మెప్మ, సంక్షేమ శాఖలు, సచివాలయ సిబ్బంది తదితర శాఖలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం అవుతున్నాయని అన్నారు. ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా ప్రచార పోస్టర్లు. కరపత్రాలు, ర్యాలీలు, తదితర



కార్యక్రమాల ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఏ. శ్రావణ బాబు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు తదితతరులు పాల్గొన్నారు.

## న్యాయవాది ని సత్కరించిన సిద్ధం నారాయణ.

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 20ప్రముఖ అంబేద్కర్ఇస్టు, బెంగుళూరు లొ ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ గా రిటైర్డ్ ఐనసిద్ధం నారాయణ పట్టణంలోనివెంగళరావు నగర్ లో నివాసముంటున్న డాక్టర్ దారాశ్రీనివాసులు న్యాయవాది ని శనివారం వారి నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ స్టుగా సోషల్ వర్కర్ గా, బిజెపి నాయకుడిగా, కళాకారుడుగా కళాకారులు నాయకుడిగా, బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తూనే వయసుతో పని లేకుండా చదువు ని కూడా కొనసాగిస్తూ ఈరోజు ఒక న్యాయవాది వృత్తిలోకి ప్రవేశించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నేను బెంగళూరు నుంచి రావడాము డాక్టర్. దారా ని అభినందించదానికి ముఖ్య కారణం అన్నారు. అదేవిధందా యువత ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ ల పిల్లలు బాగా చదువుకోవాలని డాక్టర్. దారా ని నిదర్శనం గా తీసుకోలని తెలియజేశారు. బండి హరేంద్రకుమార్ ఎంబీఏ. వెంగారెడ్డిపాలెం డాక్టర్ దారా ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మరియు న్యాయవాదిగా తన సేవలను పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అందించాలని అని కోరుచున్నాను అన్నారు



# ఇంటికో చెట్టు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**- వాతావరణ కాలుష్యంలో నుంచి బయట పడాలంటే చెట్లు నాటడమే ఏకైక పరిష్కారం.**

**-ఇళ్లల్లో చెత్తను వీధుల్లో వేయవద్దు.- అపరిశుభ్ర వాతావరణమే అనారోగ్య సమస్యలకు కారణం.**

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 20.
పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచడం ఒకటే పరిష్కారమని మున్సిపల్ చైర్ పర్సన్ శ్ మోర్ల సుప్రజ మురళి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డి పాళెం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణం నందు నిర్వహించినటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి ప్రతి పౌరుడు పరిశుభ్రతతో భాగస్వామ్యం కావాలని చైర్ పర్సన్ గా తెలియజేశారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ ఇంటికో చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కలుషితమైన వాతావరణంలో నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలంటే చెట్లు నాటి పచ్చదనం పెంచడమే ఏకైక పరిష్కారం అన్నారు. ఇళ్లలోని చెత్తా చెదారాలు ఇతర వ్యర్ధ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని ఆమె స్కూల్ విద్యార్థులకు హితవు పలికారు. కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. తద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాల పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోని వ్యర్థ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులతో సహకరించాలని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని కూడా పూర్తిగా తగ్గించాలని సూచించారు.అనంతరం . ఈ కార్యక్రమంలో




మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ వైస్ చైర్మన్ ఎరుటపల్లి శివకుమార్ రెడ్డి కౌన్సిలర్ కత్తి శ్రీదేవి రాచోరి సత్యం బెలూమె మల్లారెడ్డి టిడిపి సీనియర్ నాయకుడు టంగుటూరి మల్లారెడ్డి కౌన్సిలర్ మల్లారెడ్డి సతీష్ మని బెలూమె పద్మ గోపాలకృష్ణయ్య హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఎన్జీవో స్టేట్ నవజీ వన్ మారుతి ప్రసాద్ వినయ్ మెప్మా ఐవి అంకయ్య మహేంద్ర సంఘాల మహిళల ప్రిన్సిపాల్ ఆఫీస్ సిబ్బంది శ్రీ చైతన్య స్కూల్ దాతలు పాల్గొన్నారు





## ఎడ్లపాడు మండలంలో స్వమిత్వ గ్రామ సర్వే, స్వంత ఆదాయ వనరులపై శిక్షణా తరగతులు.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 20:
ఎడ్లపాడు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వంత ఆదాయ వనరులు పెంపుదల మరియు స్వమిత్వ గ్రామ సర్వే పై సిబ్బందికి అవగాహన కల్పించారు.శిక్షణా తరగతులకు ఫ్యాకల్టీగా కే చారి విఆర్వో స్వమిత్వ కార్యక్రమానికి సంబంధించిన అంశాలను వివరించగా, బాపిరాజు పంచాయతీ కార్యదర్శి స్వంత ఆదాయ వనరులు పెంపు మార్గాలను సిబ్బందికి వివరిస్తూ సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి హేమలత దేవి మరియు డిప్యూటీ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జాకీర్ హుస్సేన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో స్వచ్ఛత, ఆరోగ్యం పట్ల కల్గించే అవగాహన యావత్ ప్రజానీకానికి వేగంగా చేరవేయాలి..

### -నగర కమిషనర్ పులి శ్రీనివాసులు..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 20.
శనివారం అభ్యుదయ మహిళా విద్యా సంస్థల డైరెక్టర్ బి.రోహిణి దేవి ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీపురం మెయిన్ రోడ్ లోని మధర్ థెరిస్సా విగ్రహం దగ్గర దోమలపై దండయాత్ర పేరుతో జరిగిన అవగాహన మానవహారం, ఫ్లాష్ మాబ్ లో కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం ఒక ప్రత్యేక థీమ్ తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గుంటూరు నగరంలో కూడా వివిధ వార్డ్ ల వారీగా నిర్వహిస్తున్నామన్నారు. అభ్యుదయ మహిళా విద్యా సంస్థలు దోమలపై దండయాత్ర పేరుతో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత తద్వారా అందే ఆరోగ్యం పై అవగాహన కల్గించడానికి ముందుకు రావడాన్ని నగరపాలక సంస్థ నుండి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. విద్యార్థులే భావి భారత నిర్మాతలని, వారిలో ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత పట్ల అంకితభావం కల్గించగలిగితే స్వచ్ఛ గుంటూరు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాకారమవుతుందన్నారు.
కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రాదా మాధవి, రోటరీ క్లబ్ ఆదర్స్ ప్రెసిడెంట్ అనురాధ, పి.సత్యవాణి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిక

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్, 20 :కూరగాయల వ్యర్థాలను ఏరోబిక్ కంపోస్టింగ్ పద్ధతి ద్వారా మొక్కలకు అవసరమైన ఎరువుగా చాలా సులభంగా మార్చవచ్చు. కూరగాయల వ్యర్థాలను బయటపడేసినట్లయితే ఆ ప్రాంతంలో చెడువాసన, దోమలు ఎక్కువగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. సాంప్రదాయ కంపోస్టింగ్ యూనిట్స్ వలన చెడువాసన మరియు సూక్ష్మక్రిములు వృద్ధి జరుగుతుంది. మేము అభివృద్ధి చేసిన మినీ ఫాస్ట్ కంపోస్టర్ వారం రోజుల్లోనే కూరగాయల వ్యర్థాలను నైట్రోజన్, పాస్ఫరస్, పొటాషియం ఎక్కువగా గల ఎరువుగా మారుస్తుంది.ఈ మూడు స్థూలపోషకాలు మొక్కల పెరుగుదలకు చాలా అవసరం. ప్రకృతి నుంచి మనం తీసుకున్న దానిని తిరిగి ప్రకృతికి ఇవ్వడం మా లక్ష్యం.డాక్టర్ .ఎన్ .సుబ్రహ్మణ్య శర్మ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ముచ్చివోలు, శ్రీకాళహస్తి మండలం తిరుపతి జిల్లా.





# గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు : ప్రత్తిపాటి

**రోడ్లు, డ్రైనేజ్ ల శుభ్రత, తాగునీటి సౌకర్యం, వీధిలైట్ల ఏర్పాటులో నిర్లక్ష్యాన్ని సహించను.-స్వయం సహాయక సంఘాల మాటున అవినీతి గత పాలకుల ధన దాహానికి పరాకాష్ట.**

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని విభాగాలు సమన్వయంతో విజయవంతం చేయాలి. -ఉచిత కంటి.. గుండె మెగా వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**

**స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించి మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 20:
చిలకలూరిపేట: స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా ప్రజలకు స్వచ్ఛత–శుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు, చెత్త రహిత మున్సిపాలిటీలు, గ్రామాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు, ప్రతి నెలా మూడో శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర %–% స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహి స్తోందని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని పలువార్డుల్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర %–% స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని, వీధులు, కాలువల శుభ్రతను పరిశీలించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించిన స్వచ్ఛతా దినోత్సవంలో పాల్గొని, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి, మీడియాతో మాట్లాడారు.

గత పాలకులు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది టన్నుల చెత్తను పోగేసి వెళ్లిపోతే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక పట్టుదలతో కేవలం ఏడాదిలోనే చెత్తకుప్పల్ని తొలగించి, డంపింగ్ యార్డులను సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, వీధిలైట్ల ఏర్పాటుతో పాటు, పారిశుధ్య నిర్వహణపై కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తోందన్నారు. ప్రజలు కూడా తమ బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలో గతంలో పైపులైన్ల ఏర్పాటులో భాగంగా రోడ్లను అడ్డగోలుగా తవ్వేశారని, సదరు కాంట్రాక్ట్ సంస్థకు మున్ముందు ఎలాంటి పనులు కేటాయించవద్దని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఇష్టానుసారం రోడ్లు తవ్వేసి ఏడేళ్లపాటు ప్రజలకు నరకం చూపించారని, చేసిన తప్పులు సరిచేయకుండా, వారికి మరలా పనులిస్తే ప్రజలు ఊరుకోరన్నారు.

**రోడ్ల నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.10 కోట్లు**

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరైనట్లు ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలు ఎక్కువగా వినియోగించే ప్రధాన రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రపోజల్స్ సిద్ధం చేసినట్టు తెలిపారు.

కొండవీడు కోట అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్న ప్రత్తిపాటి, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కేంద్రప్రభుత్వ పథకాల పరిధిలోని నిధులతో చారిత్రాత్మక ప్రదేశానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. 2026లో కొండవీడు కోటను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రఖ్యాత పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు.

**స్వయం సహాయక సంఘాల మాటున అవినీతి గత పాలకుల ధనదాహానికి నిదర్శనం**

పల్నాడు జిల్లాలో తాజాగా బహిర్గతమైన స్వయం సహాయ సంఘాల నిధుల కుంభకోణం గత పాలకుల అవినీతి, ధన దాహానికి నిదర్శనమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. ప్రపంచస్థాయిలో పేరుప్రఖ్యాతులు పొందిన తెలుగు మహిళల స్వయంసహాయ సంఘాల్ని కూడా కలుషితం చేసి, తమ అవినీతికి అవాసంగా



మార్చుకోవడం వైసీపీ నేతలకే చెల్లిందన్నారు. డ్వాక్రా, మెప్మా సంఘాల్లో అవినీతి వ్యవహారం నరసరావుపేట కేంద్రంగా వెలుగు చూసిందని, దానిలో రోజుకో కొత్త అంశం వెలుగులోకి వస్తోందని, ప్రభుత్వం దీనిపై కచ్చితంగా దృష్టి పెట్టి, బాధ్యుల్ని కఠినంగా శిక్షిస్తుందని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ఆ కుంభకోణం వాసనలు చిలకలూరిపేట కు పాకకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు. ప్రతి డ్వాక్రా, మెప్మా గ్రూపు సభ్యులు తమ సహచరుల కదలికలపై నిఘా ఉంచాలని, డమ్మీ గ్రూపులపై యంత్రాంగం, బ్యాంకు విభాగాలు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ఈజీమనీకి అలవాటు పడితే సమస్యల కంటే కష్టాలే ఎక్కువ ఉంటాయని, అందుకు నిదర్శనం గత పాలకులే అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

**పల్స్ పోలియో, ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

ప్రభుత్వం సమాజహితం కోసం చేపట్టిన ఉచిత పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరూ తమ ప్రధాన కర్తవ్యంగా భావించాలని ప్రత్తిపాటి తెలిపారు.

శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ ఆసుపత్రుల సంయుక్త సహకారంతో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 40వ ఉచిత మెగా కంటి మరియు గుండె వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఆదివారం నాడు పురుషోత్తమ పట్నంలోని శ్రీ షిరిడీసాయి మందిర ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవ, సీఎం.ఆర్.ఎఫ్ పరిధిలోకి వచ్చే వైద్యసేవలకు కూడా నిపుణులైన వైద్యుల మెరుగైన వైద్యసేవలు అందిస్తారని తెలిపారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డీఈ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా చీపురు పట్టిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

**-పరిశుభ్రత నిత్య జీవితంలో భాగం కావాలి -స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. -- పరిశుభ్రత ముందుగా మన యింటి నుంచే ప్రారంభం కావాలి.**

**- స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**- ప్రతి నెల 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని సిఎం చంద్రబాబు, ప్రధాని మోడి ఆశయ సాధనకు కృషి చేయాలి.**

**- జొన్నవాడలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - స్వచ్ఛ దివస్ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 20.
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పరిశుభ్రతే దైవత్వమనే పెద్దల మాటను ఆచరణలో నిజం చేసి చూపాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ సందర్భంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం జొన్నవాడ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జొన్నవాడ కామాక్షమ్మ ఆలయ పరిసరాలలో ఆమె స్వయంగా చీపురు పట్టి వీధులు శుభ్రం చేసి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్ లా మారారు. అనంతరం ప్రజలచే పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియచేసే స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ పరిశుభ్రత నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పెద్దలు పిల్లలకు పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించాలని కోరారు. పరిసరాల ప్రశుభ్రతే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర





మోడి గార్లు తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి నిర్వహించిన పరిశుద్ధ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు జొన్నవాడ కామాక్షమ్మ ఆలయానికి వచ్చే భక్తులు ఎక్కడంటే అక్కడ వ్యర్థాలు వేయకుండా ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు ఒక భక్తుడు ఆలయ ప్రాంగణంలో పడి ఉన్న కాకి తన మనం తీసి ట్రస్ట్ రెండో వేసిన అది మనం అమ్మవారికి చేసే నిజమైన సేవ అవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమల అశోక రెడ్డి సర్పంచ్ పెంచలయ్య ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి బుజ్జి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ టిడిపి మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్ టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి బెజవాడ వంశీకృష్ణారెడ్డి రాష్ట్ర చేనేత సంఘం నాయకులు కె.వి. శేషయ్య జొన్నవాడ ఆలయ పాల మండలి సభ్యులు మరియు స్థానిక టిడిపి బిజెపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు

## జగన్ కోటి సంతకాలు మాకు వద్దు టిడిపి
## కూటమి ప్రభుత్వ అభివృద్ధియే మాకు ముద్దు : ఎం సుబ్బయ్య



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ ,20 :గడిచిన ఐదు సంవత్సరాలలో ఎప్పుడు కూడా ఎక్కడ కూడా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్ ఎక్కడ కూడా ప్రజల మధ్యకు రాలేదు,అదేమన్నా అంటే పరదాల కట్టుకొని సచివాలయానికి పోవడమే తప్ప ప్రజల్లో ఏ రోజు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అనేది చేపట్టలేదు 2024 ఎలక్షన్లో కూటమి ప్రభుత్వం అఖండ మెజార్టీతో 165 సీట్లు గెలుచుకొని ఈ 16 నెలల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలలో నాలుగు పథకాలు అమలు చేసి భావితరాల పౌరులకు విద్యార్థిని విద్యార్థులకు బ్రహ్మాండమైన భవిష్యత్తును కల్పిస్తూ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో చదువుకున్న డిగ్రీ విద్యార్థులకు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని ఆకాంక్షతో ఎంతో విదేశీ ఫ్యాక్టరీల పెట్టుబడులు పెట్టడం జరుగుతా ఉన్నది ప్రతి నెల ఎక్కడో ఒక దగ్గర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రతి గడప తొక్కి వాళ్ళ సమస్యలను తెలుసుకొని వెంటనే అక్కడ అధికారులతో చర్చించి పరిష్కారమైన మార్గంలో పోతుంటే ఐదు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రాన్ని నాశనం చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి జగన్ అబద్ధపు కోటి సంతకాలన్న పేరుతో మళ్లీ ప్రజల్లో అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక పిచ్చి పట్టి తిరుగుతున్నారు. ప్రజలారా అభివృద్ధి పదంగా ప్రజలే లక్ష్యంగా రాష్ట్ర భవిష్యత్తుని ముందుకు తీసుకోనిపోవాలని,ఉద్దేశంతో ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న, మంచి పనులకి ఆస్వాదిద్దాం ఆశీర్వాదం ఇస్తాం. ఎం సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు.

## 18వ వార్డులో ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం.పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 202029 నాటికి కావలి పట్టణానికి బైపాస్ రోడ్ తీసుకొస్తానని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి బైపాస్ రోడ్డు సంబంధించి డిపిఆర్ ఇచ్చానని, ఆయన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ కి అందజేశారని చెప్పారు. అందుకు గడ్కారీ కూడా సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఇంటింటికి ఎమ్మెల్యే – సమస్య మీది, పరిష్కారం మాది కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని 18వ వార్డులో.. వార్డు ఇంచార్జ్ శానం హరి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోనే ప్రతి గడపకి వెళ్లి స్థానికులను అడిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బ్యాలెన్స్ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎస్సీ సబ్ ప్లాన్, నుడా ఫండ్స్ కింద 20 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని, నిధులు మంజూరు అయితే వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. అలాగే కావలి ప్రజల దాహార్తి తీర్చేందుకు విజన్ తో ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమృత్ 1 పథకాన్ని నీరుగార్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అమృత్ 2 పథకం కోసం 38 కోట్లు కేటాయిస్తోందని, ఆ నిధులతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సంప్రదించాలని, 32 కోట్లు నిధులు మంజూరు చేశారని, ఇప్పటికే టెండర్లు కూడా పిలిచామని కాదు కృష్ణారెడ్డి తెలిపారు. ఏడాదిన్నర కాలంలోనే కావలి పట్టణాభివృద్ధి కోసం 160 కోట్లు నిధులు వెచ్చించామని ఆయన గుర్తు చేశారు. కావలి పట్టణం నుంచి మద్దూరు పాడు వరకు ఫోర్ లైన్స్ రోడ్డు పూర్తయిందని, సెంట్రల్ లైటింగ్ పనులు మిగిలి ఉన్నాయని, అవి కూడా పూర్తయితే త్వరలోనే అందుబాటులోకి తెస్తామని వివరించారు. జనవరి తర్వాత నుంచి ఇంటింటికీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని పల్లె ప్రాంతాలకు విస్తరిస్తామని వారి స్థితిగతులను కూడా తెలుసుకుని వారి సమస్యను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వానికి, తనకు వేసిన ఓటు వృధా కానివ్వబోనని చెప్పారు. జవాబుదారీతనానికి నిదర్శనంగా కావలి ఎమ్మెల్యే ఉంటారని.. ప్రజలు చెప్పుకునేలా మెచ్చుకునేలా పని చేస్తానని కావ్య కృష్ణారెడ్డి వెల్లడించారు...ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రావణ కుమార్, ఎమ్మార్వో పి. శ్రావణ్ కుమార్,టిడిపి పట్టణ అధ్యక్షులు, గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,సోమశిల మాజీ చైర్మన్, కండ్లగుంట మధుబాబు నాయుడు,టిడిపి రాష్ట్ర నాయకులు మొగిలి కల్లయ్య,18వ వార్డు ఇంచార్జ్ శానం హరి,19వ ఇంచార్జ్ ఏగూరి చంద్రశేఖర్, 26వ టిడిపి ఇంచార్జ్ గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు తిరువీధి ప్రసాద్,పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం , జనసేన పట్టణ అధ్యక్షులు బొబ్బ సాయి, బిజెపి నాయకులు చిట్టిబాబు,మాల్యాద్రి..టిడిపి నాయకులు షేక్ హజరత్, మాజీ కౌన్సిలర్ మస్తాన్,దావులూరి దేవ కుమార్ , ఏఎంసీ డైరెక్టర్ మొగిలి విజయ్ కుమార్,వల్లేరి కిరణ్



కుమార్ , షేక్ అలహర్, అక్కలిగుంట సూర్యప్రకాష్ ,వార్డు అధ్యక్షుడు పోలిశెట్టి మాలకొండయ్య, ఉపాధ్యక్షుడు షేక్ సుల్తాన్, బూత్ కన్వీనర్లు, సుభాని, సుబ్రహ్మణ్యం, పఠాన్ గౌస్, గొట్టిపాటి రాము,కందేటి వేణుగోపాల్, పబ్బిశెట్టి రంగయ్య, అంబటి శ్రీనివాసులు,జాతికీర్తి శంకర్, శివలింగం వెంకటేశ్వర్లు, శివలింగం వేడుకొండలు,ముద్ర కొలను మాల్యాద్రి, నీలి శెట్టి రమణయ్య, షేక్ జలీలు, షేక్ రాహుల్, షేక్ విక్రమ్,షేక్ బాబు, పొంతగాని వేణుగోపాల్,పొంత గాని హరి, గ్రామ సచివాలయం అధికారులు అన్ని శాఖల అధికారులు, తదితరులు భారీగా పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం ఎమ్మెల్యే.



కావలి: పెన్ పవర్–( ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 20మనందరం బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్లో పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణపై దృష్టి సారించిన ప్రభుత్వ ప్రణాళిక బద్ధంగా తీసుకొని ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడంతో శనివారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 18 వ వార్డులో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. పచ్చ జెండా ఊపి స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారిశుద్ధ కార్మికులు, నాయకులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామని మనతోపాటు మన రాష్ట్రం కూడా స్వర్ణాంధ్రత ఉంటుందన్నారు. కాలుష్యాన్ని నివారించుకునేందుకు మొక్కలు నాటడం కూడా మన బాధ్యత అన్నారు. మనం పర్యావరణాన్ని సంరక్షించుకుంటే కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రపంచ శాంతి మరియు ఐక్యత కోసం ధ్యానం అనివార్యమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకురాలు క్రాంతి



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ ,20 :ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలోని బాబు అగ్రహారం స్కూల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకురాలు క్రాంతి, స్కూలు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చేత ధ్యానం చేయించారు. శిక్షకురాలు క్రాంతి మాట్లాడుతూ....యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయంలో రెండవ ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ప్రారంభించిన గురుదేవ్ రవి శంకర్ డిసెంబర్ 21 ని వరల్డ్ మెడిటేషన్ డే గా యునైటెడ్ నేషన్స్ ప్రకటించింది. రెండవ వరల్డ్ మెడిటేషన్ డే ని యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయంలో ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు గురుదేవ్ రవిశంకర్ ప్రారంభించారు.ప్రపంచ శాంతి మరియు ఐక్యత కోసం ధ్యానం అనివార్యమని పేర్కొన్నారు. ఈ భూమి మీద ఉండే ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని ధ్యానం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. డిసెంబర్ 21వ తేదీ రాత్రి 8:30 గంటలకు ప్రపంచ శాంతి కోసం గురుదేవ్ రవిశంకర్ యునైటెడ్ నేషన్స్ నుంచి ప్రపంచంలోని కోట్ల మంది చేత ఆన్లైన్లో ధ్యానం చేయించనున్నారు.

## ఏ.పీ.ఎన్. జి .జి .ఓ. సెక్రెటరీగా బాలచంద్ర యాదవ్




శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ ,20 :బాలచంద్రా యాదవ్ ఏ.పీ. ఎన్. జి. జి .ఓ .సెక్రెటరీగా ఎన్నుకోబడడం చాలా సంతోషకరమైన విషయం అని యాదవ సామాజిక వర్గం అదేవిధంగా ఆయన స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. బాలచంద్ర యాదవ్ అందరి మనిషని ఎవరితో కూడా వ్యక్తిగతంగా శత్రువు కాదని ఎవరు ఏ ఒక్క పని చెప్పినా అట్లే చేసి పెడతాడని పార్టీలకు అతీతంగా ఉంటాడని పలుమార్లు ప్రజల ఆదరణ పొందారని ఆయన స్నేహితులు ఇలాంటి వ్యక్తికి ఏపీ ఎన్ జి జి ఓ లో సెక్రటరీ గా రావడము చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు. ఈ పదవి వచ్చేందుకు కారకులైన ఏ.పీ. ఎ.జి .జి.ఓ ప్రెసిడెంట్ చెంచురత్నం యాదవ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బినామీ పట్టాలను రద్దు చేసి ప్రభుత్వ భూములు పేదలకు ఇవ్వాలి

**-సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య**



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్, 20 :శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు రెవిన్యూ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు ఆ రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి పేదలకు ఇవ్వాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు.రెవిన్యూ అధికారుల అండదండలతో స్థానికేతరులకు డీకేటి పట్టాలను మిల్ట్రీ పట్టాలుగా మార్చేస్తున్నారు అన్నారు.దీనితోపాటు ఫ్యాక్టరీల ముసుగులో ప్రభుత్వ భూములను గుంజేస్తున్నారన్నారు ఈ భూములను అధికార పార్టీకి చెందిన నాయకులు కొంతమంది రాపూర్ వాసులకు ఉద్దలు పంటకు విక్రయించే వారన్నారు,ఈ రెవిన్యూలో స్థానికేతల పట్టాలు రద్దుచేసి స్థానికులకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.సర్వేనెంబర్ 433/1 లో 2.55 ఎకరాలు స్థానికేతరుల ఆక్రమణలో ఉంది ఇదే కాకుండా సర్వే నంబర్ 433/2 లో 2.30 సెంట్లు భూమిలో గత 45 సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి పోలమ్మ ఎ/శీ జయరామయ్య పొలాన్ని రెవిన్యూ అధికారుల అండదండలతో సాగులో ఉన్నటువంటి వారి భూమిని స్థానికేతరులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది .దీనిపై స్థానిక జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి జయరామయ్యకు న్యాయం చేయాలని కోరారు.వెంటనే రెవెన్యూ అధికారులు వారి పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా స్థానిక ఆర్డిఓ స్పందించి ఈ రెవిన్యూ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు.లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఎర్రజెండాలు నాటి మేమే పంచుతామన్నారు.

# అభివృద్ధికి స్వీకారం చుట్టిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

**కావలి రూరల్ మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే..బైక్ పై తిరుగుతూ గ్రామాల్లో పలు రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే.**



కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 20సమస్య మీదిడ పరిష్కారం నాది అనే నినాదంతో అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి రూరల్ మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించారు. గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రత్యక్షంగా పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు.ఈ క్రమంలో కావలి పట్టణం వెంకయ్యగారి పాలెం నుంచి కావలి రూరల్ మండలం పెద్ద రాముడుపాలెం వరకు కీలకమైన షార్ట్‌కట్ రూట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. సుమారు 6 కిలోమీటర్ల పొడవున, రూ.8 కోట్ల అంచనా వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి రూట్‌ను పరిశీలించారు. అనంతరం పెద్ద రాముడుపాలెం బీచ్ రోడ్డులో పరిశీలించారు,కొత్త సత్రం రెడ్డిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న రాములవారి గుడిని పరిశీలించారు. కొత్త సత్రం ఆనేమడుగు రోడ్డును పరిశీలించి గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సత్రం ఆనేమడుగు 3 కిలోమీటర్లు రోడ్డు వేస్తే ప్రయాణానికి చాలా సులభంగా ఉంటుందని ఎన్నో సంవత్సరాలు నుంచి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని రోడ్డు వేపించాలని గ్రామస్తులు కోరారు అన్నారు. త్వరలో రోడ్డు ఏపిస్తారని గ్రామస్తులకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి రోడ్డు మార్గంలో ఉన్న బురద నీరు, మోకాళ్ల లోతు నీటిలో కూడా బైక్‌పై ప్రయాణిస్తూ ఎమ్మెల్యే స్వయంగా పరిస్థితులను పరిశీలించారు. అక్కడికక్కడే అధికారులను అడిగి సమస్యలపై పూర్తి సమాచారం తీసుకున్నారు.అలాగే స్థానిక నాయకులు,గ్రామ ప్రజలతో మాట్లాడి రోడ్డు ఎలా వేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ,ఎన్నో సంవత్సరాలుగా అనేక మంది నాయకులను అడిగి అలసిపోయామని ఎమ్మెల్యేకు వివరించగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అధికారులతో, పార్టీ నాయకులతో చర్చించి వర్క్ త్వరలో ప్రారంభించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు అన్నారు. ఈ నిర్ణయంతో గ్రామ ప్రజల్లో హర్షం వ్యక్తమైంది.ప్రజల కష్టాలను కళ్లారా చూసి, మోకాలిలోతు నీళ్లలో తిరిగి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ప్రజల ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి మరోసారి



తనను తాను నిరూపించుకున్నారని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ షార్ట్ కట్ రోడ్డు పూర్తయితే కావలి పట్టణం నుంచి రూరల్ ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభమవుతాయని, అభివృద్ధికి ఇది కీలకమవుతుందని వారు తెలిపారు.గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా, మాటలకే పరిమితం కాకుండా చర్యలతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యటన ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది..ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పి. శ్రవణ్ శ్రావణ్ కుమార్, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట్రావు, టిడిపి సీనియర్ నాయకులు నాయుడు రాంప్రసాద్, ఉప్పల వెంకయ్య,గుడిపల్లి నారయ్య,తుళ్లూరు వెంకయ్య,తుమ్మలపెంట అధ్యక్షులు వాయిల మస్తాన్, ఉప్పాల దినేష్, ఎస్.కె రఫీ..వాయిల కనకయ్య,వాయిల జైపాల్,యల్లం గారి తాతయ్య, కాటం గారి రవీంద్ర,యల్లం గారి శీను, రెడ్డిపాలెం శీను..రెడ్డిపాలెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యం ఆరోగ్యం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్టే !

**-ముస్తాబు కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రేణుకా రెడ్డి**

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 20,ఆరోగ్యం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్టేనని, కాబట్టి ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుక రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం పాఠశాలలో ప్రారంభించిన ముస్తాబు ప్రభుత్వ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా శనివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతపై పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత దైనందిన జీవితంలో ఓ భాగం కావాలని ఆమె సూచించారు. పరిశుభ్రత పాటించకపోతే రోగాలు దరిచేరే ఆస్కారం ఉంటుంది కాబట్టి అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దీంతో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటు అవుతుందని ఆమె వివరించారు.అనంతరం ముస్తాబు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆచరణాత్మకంగా వ్యక్తిగత పరిశుభ్రత మరియు ముస్తాబు అంశాలపై అవగాహన కల్పించారు. తదనంతరం పాఠశాలకు అవసరమైన వాటర్ క్యాన్లను అందజేశారు. చివరగా బాలోత్సవం కార్యక్రమంలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ఆమె సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లీలారాణి,పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి,వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి మరియు సిబ్బందితో పాటు సామాజికవేత్త శ్రీపురం సీతారామయ్య మరియు ప్రముఖ వ్యాపారి నరేంద్ర పాల్గొని విద్యార్థులకు నీటి క్యాన్లు ఉచితంగా అందించారు.

## కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఉలవపాడు, డిసెంబర్ :-20నేడు కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 25 బూతులు, 1మొబైల్, రెండు రూట్స్ సూపర్వైజర్లు, మొత్తం 3350 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయాలని కరేడు వైద్య అధికారి డాక్టర్ ఎ. అనిల్ కుమార్ సూచించారు. రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ లో కూడా పోలియో చుక్కలు వేస్తారని పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని వివరించారు. ఎటువంటి అపోహలకు వెళ్లకుండా ఖచ్చితంగా పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించడం జరిగింది



## వేడాం రోడ్ నందు వరి నాట్లు నాటిన కాంగ్రెస్ నేతలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్, 20 :శ్రీకాళహస్తి మండలం, వేడాం మార్గం నందు వ్యవసాయ తూములను ఆక్రమించినందువల్ల మార్గం గుండా వాహనాలు కూడా పోలేని విధంగా దెబ్బతిన్నందువల్ల, నేటికీ ఆ మార్గం పూర్తిగా జలమయమై రాకపోకలకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో రోడ్డు నందు వరి నాట్లు నాటి, చేపలు పట్టిన కాంగ్రెస్ నేతలు.డి సి సి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ఈ మార్గం గుండా నిత్యం వేలాదిమంది జీవనోపాధి కొరకు మరియు అత్యవసర సమయాల్లో ఈ రోడ్డు నందు ప్రయాణం చేస్తూ ఉంటారు అని, పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి ఈ రహదారినీ పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వల్లే ఈ విధంగా తయారయిందని తెలియజేశారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ వేడాం రోడ్డు మార్గం నిత్యం శ్రీకాళహస్తి దేవస్థానానికి వచ్చే భక్తులు వెయ్యిలింగాలకోన, భైరవకోన, దక్షిణ కాళికాదేవి ఆలయాల సందర్శన నిమిత్తం వేలాదిమంది ప్రయాణం చేస్తున్నటువంటి ఈ మార్గం బాగు చేయడం అత్యవసరమని అదే విధంగా ఈ మార్గం గుండా ప్రయాణం నరకప్రాయంగా, ప్రమాదాలకు నిలయంగా మారిందని, ఈ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, కళ్యాణ్, నాగరాజు, అల్లావుద్దీన్, చరణ్, మహాలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లకూరు మండలంలో లో 'స్క్రబ్ టైఫస్' బ్యాక్టీరియా కలకలం..

**-అప్రమత్తమైన ఆరోగ్య సిబ్బంది..**

.పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 20 పెళ్లకూరు మండల పరిధిలోని యాడపూడి గ్రామానికి చెందిన ఈగ. గంగయ్య తీవ్ర జ్వరంతో కాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా అక్కడ వైద్యులు రక్త పరీక్షలు చేయగా "స్క్రబ్ టైపస్ " అని నిర్ధారించారు. ఈ సమాచారం అందగానే అప్రమత్తమైన పెళ్లకూరు మండలం వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య నిమిత్తం అతనిని తిరుపతి రొయ్య ఆసుపత్రి తరలించారు. అతని ఆరోగ్యం నిలకడగా ఉందని భయపడాల్సిన అవసరం లేదని పెళ్లకూరు మండలం వైద్య సిబ్బంది తెలియజేశారు. పెళ్లకూరు మండల ప్రజలు ముఖ్యంగా




రైతులు పొలాలలో జాగ్రత్తగా ఉండాలని ఈ బ్యాక్టీరియాకు సంబంధించిన పురుగు ఎక్కువగా పంట పొలాల్లో ఉంటుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. యడపూడి గ్రామంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని వైద్య సిబ్బంది తెలియజేస్తూ వీధుల్లో శానిటేషన్ చేశారు. అన్ని వేళల్లో అన్ని విధాలుగా వైద్య సిబ్బంది అందుబాటులో సిహెచ్ఓ శివారెడ్డి ఉంటుందని



తెలియజేశారు. 'స్క్రబ్ టైఫస్' బ్యాక్టీరియా స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకం. ఈ కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చ, దద్దుర్లు ఏర్పడతాయి. వారం, పది రోజుల తర్వాత జ్వరం, వణుకు, తలనొప్పి, కండరాల నొప్పులు, జీర్ణ సమస్యల రూపంలో ఇన్‌ఫెక్షన్స్ బయటపడతాయి. తెలియజేశారు.

# వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

### -పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి-ఇవి పాటిస్తే రోగాలు దరిచేరవు

### -చీపురు పట్టి రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు- స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి

### -హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



వలేటివారిపాలెం,
ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా అలవాటు చేసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.
స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వలేటివారిపాలెం మండలం వలేటివారిపాలెం గ్రామంలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన స్వయంగా చీపురుపట్టి రోడ్లు ఊడ్చారు. జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు చుట్టూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని, తద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. భోజనానికి ముందు, వాష్ రూమ్ కు వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల వద్ద తల్లిదండ్రులకు కూడా పరిశుభ్రత గురించి వివరించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. మంచి బట్టలు, నాణ్యమైన భోజనం, ఇతర సౌకర్యాలన్నీ విద్యార్థులకు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కువసార్లు డీఎస్సీలు నిర్వహించి, పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వల్ల విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ప్రవర్తన ఎలా ఉంది అన్న విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోగలుగుతున్నారని చెప్పారు.
వలేటివారిపాలెం హై స్కూల్ అభివృద్ధికి దాతల సహకారం ఎంతగానో ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఒక మాట చెప్పగానే గ్రామస్తులంతా ముందుకు వచ్చి పాఠశాల ఆవరణలో మట్టితోలి చదును చేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. అంతకుముందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శంకరరావు ఎమ్మార్వో నజీర్ అహ్మద్, అగ్రికల్చర్ ఏడి శేషారెడ్డి, మండల వెటర్నరీ అధికారి చెన్నకేశవులు, గ్రామ సర్పంచ్ సాధు శ్రీలత, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు వలేటి మధు, కొంకా రమేష్, మన్నం మాధవ, గుత్తా అచ్చు త్ వలేటి వెంగళరావు వీర మోస అంజయ్య కాకుమాని మాల్యాద్రి, గుత్తా తిరుపతయ్య, తిరుపతిస్వామి, షేక్ ఖాజావలి, నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, ప్రగడ శీను ప్రగడ మోహన్ రావు పంది లక్ష్మీనారాయణ బక్క ముంతల మాల్యాద్రి పిల్లి రామచంద్ర రెడ్డి వార్తల వెంకటేశ్వర్ రెడ్డి గొర్రెపాటి మాధవ కామినేని అశోక్, మోదేపల్లి నారాయణ, మన్నం కృష్ణ, అత్తోట వెంకటేశ్వర్లు, మాధవ, కొండయ్య, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఆరోగ్యం ఆరోగ్యం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్టే !

### - ముస్తాబు కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రేణుకా రెడ్డి

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 20,
ఆరోగ్యం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్టేనని, కాబట్టి ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుక రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం పాఠశాలలో ప్రారంభించిన ముస్తాబు ప్రభుత్వ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా శనివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతపై పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత దైనందిన జీవితంలో ఓ భాగం కావాలని ఆమె సూచించారు. పరిశుభ్రత పాటించకపోతే రోగాలు దరిచేరే ఆస్కారం ఉంటుంది కాబట్టి అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దీంతో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటు అవుతుందని ఆమె వివరించారు.అనంతరం ముస్తాబు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆచరణాత్మకంగా వ్యక్తిగత పరిశుభ్రత మరియు ముస్తాబు అంశాలపై అవగాహన కల్పించారు. తదనంతరం పాఠశాలకు అవసరమైన వాటర్ క్యాన్లను అందజేశారు. చివరగా బాలోత్సవం కార్యక్రమంలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ఆమె సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ




కార్యక్రమంలో ఎంఈఓ లీలారాణి,పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి,వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి మరియు సిబ్బందితో పాటు సామాజికవేత్త శ్రీపురం సీతారామయ్య మరియు ప్రముఖ వ్యాపారి నరేంద్ర పాల్గొని విద్యార్థులకు నీటి క్యాన్లు ఉచితంగా అందించారు

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లకు స్వస్తి పలుకుదాం

### - స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం జీవితంలో భాగం కావాలి

పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 20,
స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం జీవితంలో భాగం కావాలని మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి అన్నారు.శనివారంకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రతినెలా ప్రతి 3వ శనివారము పారిశుధ్య నిర్వహణ కార్యక్రమము నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.
ఇందుకు సంబంధించిన అవగాహన కార్యక్రమం పట్టణ పురపాలక సంఘ కార్యాలయము నుండి ప్రారంభించారు.ఇందులో ఆయన మాట్లాడుతూ.. యువత,మరియు పట్టణ ప్రజలు అందరూ సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారణకై విధిగా తమ వంతు కృషి చేయాలని మరియు నిత్యావసర వస్తువులు, కూరగాయలు తదితర వస్తువుల కొనుగోలుకై ప్లాస్టిక్ సంచులకు బదులు బట్ట సంచులను విరివిగా వినియోగించాలని అన్నారు.మెప్మా సిబ్బంది ఆధ్వర్యములో మునిసిపల్ కాంప్లెక్స్ నందు నడపబడుచున్న బట్ట సంచులను అతి తక్కువ ధరకే అందిస్తున్నామని కావున వీటిని వాడుకోవాలని, అనధికార వ్యర్థాల సేకరణ,నిర్వహణ, రవాణా,రీసైక్లింగ్ మరియు అప్-సైక్లింగ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు.గృహాల్లో పునర్వినియోగించదగిన వస్తువులను వేరు చేసి వాటిని అధీకృత స్క్రాప్ దుకాణములకు సరఫరా చేసి తద్వారా వ్యర్థాలను తిరిగి వినియోగించుకోగలమని తెలిపారు. పరిశుభ్రమైన సమాజముతోనే ఆరోగ్యవంతమైన సమాజము నిర్మించగలమని, మెరుగైన పారిశుధ్య కార్యక్రమాల వలనే పలమనేరు పురపాలక సంఘము రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ అవార్డును సాధించినదని దీనికి కృషిచేసిన పారిశుధ్య కార్మికులు,పురపాలక సిబ్బందిని కమీషనర్




ప్రత్యేకంగా అభినందించినారు. తదనంతరము పురపాలక సంఘ కార్యాలయము నందున్న బాపూజీ పార్కు నందు మొక్కలు నాటే కార్యక్రమము నిర్వహించారు.ఇందులో మునిసిపల్ ఖాదర్ మొహిద్దీన్,టిపిఓ ఇందిర,మెప్మా బాబా, కౌన్సిలర్ కిరణ్ కుమార్ పురపాలక సంఘ సిబ్బంది,మెప్మా ఆర్పీలు, మరియు సచివాలయ సిబ్బంది,నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తిలో మిన్నంటిన 'జగనన్న' జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,డిసెంబర్, 20 :
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముందస్తు వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ?యువత రక్షణే ధ్యేయం గా బైక్ నడిపే ప్రతి యువకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే అవగాహన కల్పిస్తూ, 600 మంది యువతకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు.అలాగే కళాకారులకు అండగా నిరుపేద డప్పు కళాకారుల జీవనోపాధిని ప్రోత్సహిస్తూ 400 మందికి కొత్త డప్పుల పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "నా దైవసమానులు జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 23 ఏళ్ల క్రితమే జగనన్న పుట్టినరోజు వేడుకలను జగన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మేమే ప్రారంభించాం.నాటి నుండి నేటి వరకు ప్రతి ఏటా సేవా దృక్పథంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నాం. యువత క్షేమంగా ఉంటేనే ఆ కుటుంబాలు బాగుంటాయి, అందుకే హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాం. అలాగే మన సంస్కృతిని చాటిచెప్పే డప్పు కళాకారులకు అండగా నిలవడం సంతోషంగా ఉంది," అని తెలిపారు.?అనంతరం వైఎస్ఆర్సీపి అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జగనన్నకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, ఉన్నం వాసుదేవ నాయుడు,
సుధాకర్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్య రాణి,పగడాల రాజు, బర్రి సుదర్శన్ రెడ్డి,చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,గంగారి రమేష్, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, కోగిలి సుబ్రహ్మణ్యం, గున్నేరి కిషోర్ రెడ్డి, కూనాటి రమణయ్య యాదవ్, సిరాజ్ భాషా, బుల్లెట్ జయశ్యామ్, మున్నా రాయల్, పటాన్ ఫరీద్, ఉత్తరాజి సర్వణ కుమార్, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, మునిరత్నం నాయుడు, కొల్లూరు హరి నాయుడు, పసల కృష్ణయ్య, పులి



రామచంద్ర, పెరుమాల చౌదరి, సాగి రవి, షర్మిల ఠాగూర్, సునీత సింగ్ మరియు భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు,మహిళలు పాల్గొన్నారు.



# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ

కందుకూరు, పెన్ పవర్, డిసెంబర్ 20
టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు మూడో శనివారం సందర్భంగా కళాశాల విద్యాశాఖ వారి సూచనల మేరకు స్వర్ణాంధ్ర మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని, ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్ తరాలను మెరుగైన కాలుష్య రహిత సమాజంలోకి తీసుకెళ్లడం కోసం తమ వంతు పాత్ర నిర్వహించాలని కోరారు. వెదురు మొక్కల పెంపకం ద్వారా వాతావరణంలో ఎక్కువ ఆక్సిజన్ విడుదల చేయవచ్చని తద్వారా కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేయవచ్చు అని తెలియజేశారు. తమ కళాశాలలో బ్యాంబూ గార్డెన్ ద్వారా ఆవిధమైన ప్రయత్నం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణం రహిత వస్తువుల్ని వాడటాన్ని తమ జీవన విధానం మార్చుకోవడానికి కృషి చేయాలని తెలియజేశారు. జంతు శాస్త్ర విభాగ ఇన్చార్జ్ డాక్టర్ ఇట్టా అనూష మాట్లాడుతూ మియావాకి విధానం ద్వారా అటవీ పెంపకం యొక్క ప్రత్యేకత వివరించారు. అటువంటి వినూత్న కార్యక్రమం ఎంతో సంతోషమని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా ఇందులో భాగస్వాములు కావాలని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం కళాశాలలోని వర్మి కంపోస్ట్ యూనిట్ నందు వానపాములను విడుదల చేసి వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి శ్రీహరి, అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత, డాక్టర్ కె వి పద్మావతి, సిహెచ్ అలేఖ్య, గడ్డం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల్ని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం...... - ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి, పెన్ పవర్, డిసెంబర్ 20
మనందరం బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణపై దృష్టి సారించిన ప్రభుత్వ ప్రణాళిక బద్ధంగా తీసుకొని ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడంతో శనివారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 18 వవార్డులో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు.పచ్చ జెండా ఊపి స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రారంభించారు.పారిశుద్ధ కార్మికులు,నాయకులు,ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.ప్రతి ఒక్కరూమనఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన పరిసరాలను కూడాశుభ్రంగా ఉంచుకుంటే మనంఆరోగ్యంగా ఉంటామని మనతోపాటు మన రాష్ట్రంకూడా స్వర్ణాంధ్రత ఉంటుందన్నారు. కాలుష్యాన్ని నివారించుకునేందుకుమొక్కలు నాటడంకూడా మనబాధ్యత అన్నారు.మనం పర్యావరణాన్ని సంరక్షించుకుంటే కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నాగూర్ మీరా స్వాముల గంధ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి..

కావలి, పెన్ పవర్, డిసెంబర్ 20
కావలి రూరల్ మండలం ఆనేమడుగు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ నాగూర్ మీరా స్వాముల గంధమహోత్సవ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు శ్రీ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆనేమడుగు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దర్గా కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఘనస్వాగతంపలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, విశ్వాసానికి పాత్రులు ముస్లింలని, తన రాజకీయ జీవితానికి నాంది పలికింది ముస్లిం సోదరులేనని పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా గెలవడంలో ముస్లింల కృషి ఎనలేనిదని తెలిపారు.గతఏడాది ఇదే దర్గాలో ఆశీర్వాదం కోరినట్లు గుర్తుచేసుకుంటూ,ముస్లిం సోదరులుతనను మీఇంటి బిడ్డగా భావించి ఆశీర్వదించిఎమ్మెల్యేగా చేశారనిఅన్నారు.తాను ఎల్లప్పుడూ మీగ్రామం, నియోజకవర్గ అభివృద్ధికోసం కృషి చేస్తానని,ప్రజల సమస్యల పరిష్కారంలోముందుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న ఈ గంధ మహోత్సవంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి పాల్గొనడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు..మన జీవితం నలుగురు మెచ్చే విధంగా ఉండాలని, దేవుని ఆశీస్సులు, ప్రజల ప్రేమతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు,టిడిపి నాయకులు కార్యకర్తలు. భక్తులు భారీగా పాల్గొన్నారు..

# సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ లు ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ



నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 20
విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి,శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సైన్స్ ఫెయిర్ లు నిర్వహిస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని జడ్పీ హైస్కూల్లో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను సాంకేతిక రంగంలో ఉపయోగించేలా సైన్స్ పెయిర్ లు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్ ను భవిష్యత్తుకు ఉపయోగించు కోవాలన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడాల సైన్స్ పెయిర్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాకు అసెంబ్లీ నిర్వహించి విద్యార్థులకు అసెంబ్లీపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. నాయుడుపేట పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం 34 మండలాల నుండి 300 మంది ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులు 268 సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న శాస్త్రీయ ప్రయోగాలను పరిశీలించిన ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, నాయుడుపేట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జివిఆర్ నాయుడు,నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆదవరం నాగురయ్య,సెక్రటరీ బట్ట సుబ్రహ్మణ్యం,తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి,సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పసల గంగా ప్రసాద్,మైలారి రాజశేఖర్,పోట్లపూడి రాజేష్, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పలుకూరు ముత్యాలయ్య,జువ్వలపాటి మస్తాన్,అవధానం సుధీర్,నిత్య కృష్ణారెడ్డి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఏపీలో భారీగా జాబ్ కార్డులు రద్దు

**ఒంగోలు, డిసెంబర్ 20, పెన్ పవర్:** ఏపీలో ఉపాధి హామీ కూలీలకు భారీ షాక్ తగిలింది. రాష్ట్రంలో ఉపాధి హామీ జాబ్ కార్డులు భారీగా రద్దయ్యాయి. అక్టోబర్ పది నుంచి నవంబర్ 14 మధ్య కాలంలో ఐదు వారాలలో సుమారుగా 11 లక్షల జాబ్ కార్డులు తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. దేశంలోనే అత్యధికంగా జాబ్ కార్డులు రద్దైన రాష్ట్రం ఏపీయేనని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రెండో స్థానంలో ఉన్న తెలంగాణలో లక్షలోపు జాబ్ కార్డులు రద్దుకాగా.. ఏపీలో ఈ సంఖ్య ఏకంగా11 లక్షలుగా ఉండటం గమనార్హం.ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ కూలీలకు భారీ షాక్. ఏపీలో ఉపాది హామీ పథకం జాబ్ కార్డులు భారీగా రద్దయ్యాయి. 2025 -26 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో సుమారుగా 18.38 లక్షల జాబ్ కార్డులు రద్దయ్యాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే ఎక్కువగా జాబ్ కార్డులు రద్దు కావటం గమనార్హం. ఇక అక్టోబర్ 10 నుంచి నవంబర్ 14 మధ్య కాలంలో ఏపీలో 11.07 లక్షల జాబ్ కార్డులు రద్దైనట్లు అధికారులు వెల్లడించారు. కేవలం ఐదు వారాల వ్యవధిలోనే 11 లక్షల జాబ్ కార్డులను అధికారులు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించారు. ఈ ఐదు నెలల కాలంలో దేశవ్యాప్తంగా 16.31 లక్షల జాబ్ కార్డులు రద్దు కాగా.. అందులో 11 లక్షలు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవి కావటం గమనార్హం. దేశవ్యాప్తంగా రద్దు అయిన కార్డులలో 68 శాత ఏపీవే.మరోవైపు ఈ ఐదు నెలల కాలంలో మిగతా రాష్ట్రాలలో కనీసం లక్ష జాబ్ కార్డులు కూడా రద్దు కాలేదు. కానీ ఏపీలో మాత్రం ఈ సంఖ్య 11 లక్షలుగా ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ తర్వాత తెలంగాణ రెండో స్థానంలో ఉంది. తెలంగాణలో 95,084, ఒడిశా 80,896, జమ్మూకశ్మీర్ 79,070 జాబ్ కార్డులు రద్దైనట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం రూ. 7,707.21 కోట్లు విడుదల చేసిందిమరోవైపు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉంటోంది. అందులో భాగంగా ప్రతి మూడు నెలలకు ఓసారి జాబ్ కార్డులపై సమీక్షిస్తుంటారు. కొత్త జాబ్ కార్డుల జారీతో పాటుగా చనిపోయినవారు. చాలా రోజుల నుంచి పనిచేయని వారు, వలస పోయినవారి జాబ్ కార్డులను తొలగిస్తూ ఉంటారుఇక ఈ మధ్య కాలంలో జాబ్ కార్డులకు ఈ కేవైసీ కూడా తప్పనిసరి చేయటంతో.. భారీగా జాబ్ కార్డులు రద్దైనట్లు తెలుస్తోంది. మరోవైపు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ లెక్కల ప్రకారం.. ఏపీలో 51 లక్షల కుటుంబాలు.. 90 లక్షలమంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద నమోదు చేసుకున్నారు.

## బహిష్కరణ వెనుక వ్యూహం....

**కడప, డిసెంబర్ 20, పెన్ పవర్:** అడ్మినిస్ట్రేషన్ విషయంలో చంద్రబాబు ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో చెప్పక్కర్లేదు. వ్యవస్థ తన పని తాను చేసుకుపోవాలి..అంతా సిస్టమ్ ప్రకారం జరగాలని కోరుకునే నేత. అలాంటి చంద్రబాబు ఈ సారి ఏపీలో పవర్‌లోకి వచ్చాక..అంతా సెట్‌రైట్ చేసే ప్రయత్నం చేస్తున్నారట. రౌడీయిజం, గూండాయిజం, గంజాయి బ్యాచ్ అరాచకాలు, దందాలు, సెటిల్‌మెంట్లకు చెక్ పెట్టే స్కెచ్ వేస్తున్నారు. ఈ క్రమంలోనే మొన్న కలెక్టర్ల సదస్సులో శాంతి భద్రతలపై సమీక్షించారు సీఎం చంద్రబాబు.రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపేందుకు ఏ మాత్రం వెనకాడొద్దని ఆదేశించారు. వింటే విన్నారు. గతం గతః అని సెట్‌రైట్ అయితే ఓకే. కాదు కూడదంటే..ఎవర్నీ వదిలిపెట్టొద్దని.. నోటోరియస్ రౌడీషీటర్లను అవసరమతే రాష్ట్ర బహిష్కరణ చేయాలని చంద్రబాబు పోలీస్ అధికారులకు సూచించారు. అయితే సీఎం చంద్రబాబు ఆదేశాలతో ప్లాన్ ఆఫ్ యాక్షన్ రెడీ చేసే పనిలో ఉన్నారట పోలీస్ అధికారులు. ఏపీలో దాదాపు 9 వేల మంది రౌడీ షీటర్లు ఉండగా..అందులో ఎక్కువ మంది పట్టణాల్లోనే ఉంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యల చుట్టూ చర్చ జరుగుతోంది. రౌడీ షీటర్లను రాష్ట్రం నుంచి రౌడీల బహిష్కరించడం సాధ్యమేనా అన్న డిస్కషన్ మొదలైంది. కత్తిపోట్లు, హత్యాయత్నం, వేధింపుల కేసులు '%ూ%' కేటగిరీలో ఉండగా.. %దీ%-కేటగిరిలో వరుస దొంగతనాలు, మద్యం, డ్రగ్స్ రాకెట్లు, గ్యాంగ్ దాడులు ఉన్నాయి. ఇక %జ%-కేటగిరిలోడ్రగ్స్ స్మగ్లింగ్, అక్రమ బియ్యం సప్లై చేసే నేరస్తులు ఉన్నారు. రౌడీ షీటర్లలో ఎక్కువ మంది పొలిటికల్ లీడర్లు, మద్యం వ్యాపారులు ఉన్నట్లు కూడా అంచనాలు ఉన్నాయి. దాదాపు 15వందల మంది వరకు కరుగుడట్టిన నేరస్తులు ఉన్నారని పోలీసులు ఐటెండిఫై చేశారట.ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాల్లో రిపీటెడ్‌గా నేరాలు చేసే వారిపై పీడీ యాక్ట్ పెట్టేందుకు కూడా రెడీ అవుతోందట పోలీస్ శాఖ. రౌడీలు అనే వారు రాష్ట్రంలో ఉండేందుకు వీల్లేదంటున్నారు సీఎం చంద్రబాబు. అవసరమైతే నోటోరియస్ రౌడీలను రాష్ట్రం నుంచి పంపించేందుకు కూడా వెనుకాడొద్దని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే రాష్ట్ర బహిష్కరణ చేయాలని ఆర్డర్స్ పాస్ చేశారు. జిల్లాలో ప్రొఫెషనల్ రౌడీలను గుర్తించి వార్నింగ్ ఇచ్చి..వినకపోతే పీడీ యాక్ట్ పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో జీరో టాలరెన్స్, లా అండ్ ఆర్డర్ విషయంలో సీరియస్‌గానే ఉంటామన్నారు.అయితే ప్రజా ఉద్యమాలు చేసిన లీడర్లపై పలు కేసులు ఉండటం..కొందరు రాజకీయ నేతలపై కూడా రౌడీషీట్లు నమోదై ఉండటంతో..ఏపీ సీఎం వ్యాఖ్యలు.. రౌడీషీటర్ల బహిష్కరణ అంశం చర్చకు దారితీస్తోంది. పలు పార్టీలతో సంబంధం ఉన్నోళ్లు, రాజకీయ ప్రేరేపిత కేసులతో సతమతం అవుతున్న వారిని కావాలని ఇంకా ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరగొచ్చన్న టాక్ మొదలైంది. తమ మాట వినని రౌడీషీటర్లను రాష్ట్రం నుంచి బహిష్కరిస్తే పరిస్థితి ఏంటన్న క్వశ్చన్ రేజ్ అవుతుంది.సేమ్‌టైమ్ రౌడీషీటర్లలో చాలామందికి ఏదో ఒక పార్టీలోని కీలక నేతలతో సంబంధాలు ఉన్నాయన్నది ఓపెన్ సీక్రెట్. అప్పుడు అధికార పార్టీకి అనుకూలంగా ఉండేవారిని సేవ్ చేసి..ప్రతిపక్ష పార్టీ సానుభూతిపరులను రాష్ట్ర బహిష్కరణ చేసే అవకాశాలు లేకపోలేదంటూ డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. అదే కనుక జరిగితే..రౌడీ షీటర్ల బహిష్కరణ అంశం పొలిటికల్ కాంట్రవర్సీకి..రాజకీయ రచ్చకు దారి తీయడం పక్కా అన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏపీ సర్కార్ రౌడీ షీటర్లను బహిష్కరిస్తుందా.? రాష్ట్రం నుంచి ఎంత కాలం బహిష్కరించే అవకాశం ఉంటుంది.? రౌడీషీటర్ల బహిష్కరణ ప్రభుత్వ డెసిషనా? న్యాయస్థానాల నిర్ణయమేనా? అనేది వేచి చూడాలి.

## నెల్లిమర్లలో నెయ్యిం... కయ్యిం...

**విజయనగరం, డిసెంబర్ 20 పెన్ పవర్:** తెలుగుదేశంపార్టీకి అది బలమైన నియోజకవర్గం. కానీ గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా జనసేనకు లభించింది. అధినేత చంద్రబాబు ఆదేశాలతో టీడీపీ జనసేన అభ్యర్థికి పూర్తి మద్దతు తెలిపింది. నేతలు బాగానే సహకరించారు. దీంతో జనసేన అభ్యర్థి ఎమ్మెల్యే అయ్యారు. అయితే ఫలితాలు వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇక్కడ నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారిని చేరదీసి ప్రాధాన్యమిస్తున్నారు ఆ ఎమ్మెల్యే. దీంతో రోజు రోజుకు ఆ నియోజకవర్గంలో పరిస్థితి మారుతుంది. కూటమి పార్టీలో విభేదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఇంతకీ ఏ దాని నియోజకవర్గం అంటే? విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే మాత్రం కూటమి పార్టీల్లో విభేదాలు స్పష్టమవుతున్నాయి. ఇదే అదునుగా అక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టు బిగించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. కూటమి పెద్దలు కలుగజేసుకోకపోతే ఈ నియోజకవర్గంలో పై వచ్చే ఎన్నికల నాటికి ఆశలు వదులుకోవాల్సి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.2009లో ఆవిర్భవించింది నెల్లిమర్లనియోజకవర్గం. అంతకుముందు సతివాడ నియోజకవర్గంగా ఉండేది. ఆ నియోజకవర్గంలో నుంచి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు పతివాడ నారాయణ స్వామి నాయుడు. వరుసగా అయిదు సార్లు విజయం సాధించి రికార్డు సృష్టించారు. 2009లో పునర్విభజన తో నెల్లిమర్ల ఆవిర్భవించింది. తొలి ఎన్నికల్లో ఓడిపోయారు

పతివాడ నారాయణ స్వామి నాయుడు. 2014లో గెలిచారు. 2019లో ఓడిపోయారు. అయితే 8 పదుల వయసు ఉండే ఆయన వయోభారంతో బాధపడుతుండడంతో అక్కడ నియోజకవర్గ బాధ్యతలను టిడిపి సీనియర్ నేత కర్రోతు బంగారు రాజుకు అప్పగించింది హై కమాండ్. ఆయన ఐదేళ్లపాటు పార్టీని ఎంతగానో అభివృద్ధి చేశారు. లోకేష్ పాదయాత్ర ముగింపు కూడా తన నియోజకవర్గంలో నిర్వహించి ఉత్తరాంధ్రలో పార్టీకి ఒక ఊపు రావడంలో కీలక పాత్ర పోషించారు. కానీ గడిచిన ఎన్నికల్లో ఈ సీటు జనసేన తన్నుకు పోయింది. ఆ పార్టీ అభ్యర్థిగా లోకం కళ్యాణి మాధవి పోటీ చేసి గెలిచారు.ఐదేళ్లపాటు తిరుగులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దారు బంగారు రాజు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలిచే నియోజకవర్గాల జాబితాలో చేర్చారు. కానీ టిడిపి హై కమాండ్ ఆదేశాలతో 2024 ఎన్నికల్లో జనసేన అభ్యర్థికి మద్దతు తెలిపారు. మద్దతుగా ప్రచారం చేశారు. 2019 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన లోకం కళ్యాణి మాధవికి కేవలం పదివేల ఓట్లు దక్కాయి. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి రికార్డు స్థాయిలో విజయం సాధించారు ఆమె. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చాక కర్రోతు బంగారు రాజుకు నామినేటెడ్ పదవి ఇచ్చారు చంద్రబాబు. అయితే టిడిపి మద్దతుతో గెలిచిన ఎమ్మెల్యే తరువాత టిడిపి శ్రేణులను పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది. పైగా ఎన్నికల ఫలితాలు తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జనసేనలోకి వెళ్లాయి. భవిష్యత్తు రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని జనసేన ఎమ్మెల్యే వైసీపీ శ్రేణులకు ఎంతగానో ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈ క్రమంలో టిడిపి శ్రేణులను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో విభేదాలు తరా స్థాయికి చేరుకుంటున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను 20 కోట్ల రూపాయల వరకు నెల్లిమర్ల నియోజకవర్గానికి కేటాయించినట్లు తెలుస్తోంది. అయితే ఈ పనులు జరిపించడంలో టిడిపి కంటే వైసీపీ నుంచి జనసేనలో చేరిన వారికి ప్రాధాన్యం లభిస్తుంది అన్న విమర్శ ఉంది. రోజురోజుకు ఇక్కడ పరిస్థితి దిగజారుతుండగా కూటమి పార్టీల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఇలానే కొనసాగితే మాత్రం ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఛాన్స్ దక్కి పరిస్థితి ఉంది. అయితే ఇప్పటికే కూటమి పెద్దలు ఆ ఇరువురు నేతలను పిలిచి మందలించారు. అయినా సరే అదే పరిస్థితి కొనసాగుతోంది. ఇలా అయితే కూటమికి ఆ నియోజకవర్గంలో కష్టమే.

# హెూం టార్గెట్ గా పవన్

**విజయవాడ, డిసెంబర్ 20, పెన్ పవర్:**
జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోలీసు వ్యవస్థపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. విశాఖలో కొంత మంది వచ్చి దాడి చేస్తే పోలీసులు పట్టించుకోలేదన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎస్పీలు కఠినంగా ఉండాలన్నారు. వృద్ధి రేటు సాధించడానికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమన్నారు. గతంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో స్మగ్లింగ్, గంజాయి రవాణా , శాంతిభద్రతల అంశాలను ప్రస్తావించారు. అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తే సామాన్యుడు ఎవరి వద్దకు వెళ్తాడు?" అని నిలదీశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా స్మగ్లింగ్ ఆగకపోవడంపై ఆయన పోలీసు ఉన్నతాధికారుల బాధ్యతను ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ప్రధానంగా పోలీసు శాఖలోని 'నిర్లిప్తత'ను ఎండగడుతున్నారు. గత ప్రభుత్వం నుంచి వచ్చిన పద్ధతులను ఇంకా కొందరు అధికారులు పాటిస్తున్నారని, నిందితుల అరెస్టు విషయంలో కులమతాలను చూడటం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మౌనం వల్లే వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అధికారులు పాత ధోరణిలోనే ఉండటాన్ని ఆయన సహించలేకపోతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో మహిళలపై వస్తున్న అసభ్యకర పోస్టుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబడుతున్నారు.పవన్ కల్యాణ్ ఇలా సొంత కూటమిలోని హెూంశాఖను టార్గెట్ చేయడం వెనుక రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అంచనాలను అందుకోవడంలో పోలీసులు విఫలమైతే, ఆ నింద మొత్తం కూటమి ప్రభుత్వంపై పడుతుందనే ఆందోళన.



రెండోది, ప్రశ్నించే గొంతుకగా తన 'జనసేన' ఇమేజ్‌ను కాపాడుకుంటూనే, పరిపాలనలో చురుకైన మార్పులు తీసుకురావాలని అధికారులపై ఒత్తిడి పెంచడం అని జనసేన వర్గాలు భావిస్తున్నాయి.కలెక్టర్ల సదస్సులో పవన్ చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో మరోసారి వేడిని పెంచాయి. తాను కేవలం పంచాయతీరాజ్ మంత్రిని మాత్రమే కాదు, రాష్ట్ర బాధ్యత ఉన్న డిప్యూటీ సీఎంని అనే సంకేతాన్ని ఆయన బలంగా పంపారు. పోలీసు వ్యవస్థలో మార్పు రాకుంటే పవన్ కల్యాణ్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉందని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే పవన్ కల్యాణ్ సూచనలను హెూంమంత్రి పాజిటివ్ గా తీసుకుంటున్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కు అలా సూచించే అధికారం ఉందని అంటున్నారు.

# వందో టెస్ట్ కు రెడీ అవుతున్న ఇస్రో

**నెల్లూరు, డిసెంబర్ 20, పెన్ పవర్:**
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఒకప్పుడు సైకిల్‌పై రాకెట్లను తీసుకెళ్లి ప్రయోగాలను చేపట్టింది. అంతరిక్ష ప్రయోగాల్లో దిగ్గజాలు అయిన రష్యా, అమెరికా లాంటి దేశాలు మన ఇస్రోను అవహేళన చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇపుడు అదే రష్యా, అమెరికా దేశాలకు చెందిన కీలక ఉపగ్రహాలను నింగిలోకి ప్రవేశ పెట్టే స్థాయికి ఇస్రో చేరుకుంది. ఐదేళ్ల క్రితం వరకు చిన్నచిన్న ఉపగ్రహాలను మాత్రమే ప్రయోగించే సామర్థ్యం ఉన్న ఇస్రో, ఇప్పుడు అత్యంత భారీ ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సామర్థ్యమున్న రాకెట్‌ను తయారు చేసింది. మరి కొన్ని రోజుల్లో ఈ మహా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో ఇది నూరవది. ఈ సందర్భంగా అత్యంత భారీ రాకెట్‌ను ప్రయోగించనుంది ఇస్రో.ఇస్రో ప్రస్థానంలో మరో మైలు రాయిని దాటేందుకు కౌంట్ డౌన్ షురూ అయింది.. డిసెంబర్ 24వ తేదీన జరిగే %ాఎవీ% 3 ప్రయోగంతో ఇస్రో సెంచరీ కొట్టనుంది. అమెరికా-భారత్ సంయుక్తంగా చేపడుతున్న ప్రయోగం ఇది. ఇస్రో చేపడుతున్న వందో ప్రయోగమే కాకుండా ఇంకా ఈ లాంచ్ ద్వారా ఇస్రో కొత్త రికార్డు కొట్టబోతోంది. 24వ తేదీన శ్రీహరికోట నుంచి ఈ మెగా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో అత్యంత భారీ రాకెట్ మాత్రమే కాదు.. ఇది ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో ఇది నూరవది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి బ్లూబర్డ్-6 ప్రయోగం జరగనుంది. ఈ ఉపగ్రహాన్ని రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనున్న బ్లూబర్డ్ శాటిలైట్. భారత్-అమెరికా సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని చేపడుతున్నాయి. ఇస్రో రాకెట్ ప్రయోగ తేదీ డిసెంబర్ 24 గా ప్రకటించింది. ఎల్వీఎమ్-3ఎం 6 రాకెట్ ప్రయోగానికి చాలా ప్రత్యేకత ఉంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వద్ద రెండు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి ప్రవేశ పెట్టగలిగేది. అంతకంటే బరువైన ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపాలంటే ఫ్రెంచ్ గయా, రష్యా లాంటి దేశాల నుంచి ఆదేశాల సహకారంతో ఉపగ్రహాలను ప్రవేశపెట్టేది ఇస్రో.ఇస్రో ఈ పరిస్థితులను అధిగమించింది. సరికొత్త వాహక నౌకను తయారు చేసింది.. 4 టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం నింగిలోకి తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్ ను తయారు చేసి సక్సెస్ చేసింది. ఈ రాకెట్ ను బాహుబలి రాకెట్ గా పిలిచేవారు. ఇప్పుడు అంతకు మించి అన్నట్లు ఇంకా చెప్పాలంటే బాహుబలి-2 రాకెట్ అన్నట్లుఅప్‌గ్రేడ్ అయ్యింది. 6.5 టన్నుల బరువున్న అమెరికాకు చెందిన బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశ పెట్టనుంది. ప్రయోగ సమయం 24 ఉదయం 8.50 గంటలకు ఉంటుందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది.టెక్సాస్ కేంద్రంగా పనిచేసే %ూ% స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన బ్లూబర్డ్ శ్రేణి ఉపగ్రహం ప్రపంచవ్యాప్తంగా నేరుగా మొబైల్ బ్రాడ్ బ్యాండ్ సేవలను మెరుగ్గా అందించేందుకు ఈ బ్లూ బర్డ్ శాటిలైట్‌ను రూపొందించారు.

ఈ ఉపగ్రహం హై బ్యాండ్‌విడ్త్ నెట్‌వర్క్ అందించే సామర్థ్యం కలిగి ఉంటుంది. భూమిపై పనిచేస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సేవలకు లైసెన్స్ స్పెక్ట్రమ్ ద్వారా అనుసంధానమై సేవలను విస్తరించేలా ఈ వ్యవస్థ పని చేస్తుంది.

అక్టోబరు 19న అమెరికా నుంచి బ్లూబర్డ్-6 ఉపగ్రహం శ్రీహరికోటకు చేరి అనుసంధాన పనులు, ఇంధన నింపుదల, తుది తనిఖీల పరిశీలనలు శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తి చేశారు.ఇతర ఉపగ్రహాల కంటే మూడున్నర రెట్లు పెద్దదిగా, సుమారు పది రెట్లు అధిక డేటా సామర్థ్యంతో పనిచేయనుంది. ఇదే రాకెట్ ద్వారా భారత్ చేపట్టనున్న గగన్యాన్ ప్రాజెక్టు ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది ఇస్రో. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో వందవది కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల తోపాటు మాజీ శాస్త్రవేత్తల్లో కూడా ఇస్రో ఘనత అనే గర్వం కనబడుతోంది..

# దువ్వాడ... ఇప్పుడు బోరుగడ్డ

**గుంటూరు, డిసెంబర్ 20, పెన్ పవర్:**
లేట్‌గా అయినా లేటెస్ట్‌గా" అనే డైలాగ్ సినిమాల్లో వినడానికి బాగుంటుంది. కానీ రాజకీయాల్లో మాత్రం ఆలస్యం అంటే భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా వైసీపీ రాజకీయాల విషయంలో ఈ మాట మరింతగా వినిపిస్తోంది. ఇప్పటి రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. సోషల్ మీడియా యుగంలో ప్రతి క్షణం కీలకమైంది. ఏ అంశం వచ్చినా వెంటనే స్పందించాలి, స్పష్టత ఇవ్వాలి. కానీ వైసీపీ ఇంకా పాత తరహా రాజకీయాలకే పరిమితమైందన్న విమర్శలు పెరుగుతున్నాయిప్రజలకు అన్నీ తెలుసు, కాలమే అన్నీ తేలుస్తుంది అన్న భావనతో ముందుకు వెళ్లడం ఇక పనిచేయదని చాలామంది అంటున్నారు. ఏ విషయం అయినా జనాలకు పదే పదే వివరించాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న విధానం సరైనదని ఆయన అనుచరులే కాదు, రాజకీయ ప్రత్యర్థులూ ఒప్పుకుంటారు. ఒకసారి చెప్పితే కొద్దిమందికే చేరుతుంది, అదే విషయాన్ని పదిసార్లు, వందసార్లు చెప్పితే అందరికీ చేరుతుందన్నది చంద్రబాబు మార్క్‌గా చెబుతారు. ఆయన మాట్లాడేది ఇప్పటికే విన్నవారి కోసం కాదు, వినని వారి కోసం అన్న మాట రాజకీయ వర్గాల్లో ప్రసిద్ధి చెందింది. అయితే ఈ తరహా కమ్యూనికేషన్ స్ట్రాటజీ వైసీపీకి ఇంకా పూర్తిగా అలవడలేదని అంటున్నారు.

నిర్ణయాలు తీసుకోవడంలోనూ వైసీపీ ఆలస్యం చేస్తోందన్న అసంతృప్తి పార్టీ లోపలే ఉంది. టీడీపీపై ఏదైనా విమర్శ వచ్చినా ఆ పార్టీ వెంటనే స్పందిస్తుందన్న అభిప్రాయం ఉంది. కానీ వైసీపీ మాత్రం చాలాసార్లు మౌనం పాటించి, చివరకు



నష్టపోయిందని కొందరు నేతలే బహిరంగంగా చెబుతున్నారు. ఇలా సైలెంట్‌గా ఉండటం వల్ల ఆరోపణలే నిజాలుగా మారిపోయాయని, దాని వల్ల పార్టీకి ఇమేజ్ డ్యామేజ్ జరిగిందని ఇప్పుడు గ్రహిస్తున్నారట.బోరుగడ్డ అనిల్ కుమార్ వ్యవహారం ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. ఆయన తాను వైసీపీ వ్యక్తిననేలా ప్రవర్తిస్తూ సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యర్థి నేతలను తీవ్రంగా టార్గెట్ చేసిన పోస్టులు ఉన్నప్పటికీ, అప్పట్లో పార్టీ స్పందించలేదన్న విమర్శలు వచ్చాయి. చాలా ఆలస్యంగా "అతనికి పార్టీతో సంబంధం లేదు" అని వైసీపీ ప్రకటన ఇవ్వడం వల్ల అప్పటికే నెగిటివిటీ పార్టీకి అంటుకుపోయిందని చర్చ సాగుతోంది.ఇలాగే శ్రీకాకుళం జిల్లాకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ విషయంలోనూ పార్టీ ఆలస్యంగానే చర్యలు తీసుకుందని అంటున్నారు. ఆయన వ్యక్తిగత వ్యవహారాలు వివాదంగా మారినా, చాలా కాలం పాటు స్పందించలేదన్న విమర్శ ఉంది. సస్పెండ్ చేసినప్పటికీ, ఇప్పటికీ ఆయన తాను పార్టీ నేతనే అన్నట్లుగా వ్యవహరించడం వల్ల ప్రత్యర్థులు వైసీపీనే టార్గెట్ చేస్తున్నారట. ఈ నేపథ్యంలో దువ్వాడ వ్యవహారంపై మరో స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని పార్టీ ఆలోచనలో ఉందని సమాచారం. మొత్తంగా చూస్తే, "మాకు సంబంధం లేదు" అని చెప్పాల్సిన జాబితా వైసీపీకి చాలా పెద్దదిగా మారుతోందన్న సెటైర్లు వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఆలస్యం ఎంత ప్రమాదకరమో ఇప్పుడు అయినా పార్టీ గ్రహిస్తుందా? అన్న ప్రశ్న మాత్రం మిగిలే ఉంది.

## మీరు ఏంటో.. మీ విధానాలేంటో..! రింకూ సింగ్‌ను వరల్డ్ కప్‌కు సెలెక్ట్ చేయడంతో బీసీసీఐపై విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026లో ఇండియా, శ్రీలంక సంయుక్తంగా అతిథ్యమివ్వనున్న టీ20 వరల్డ్ కప్ కోసం భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన స్క్వాడ్‌ను శనివారం (డిసెంబర్ 20) అనౌన్స్ చేసింది. ఫామ్‌లో లేనప్పటికీ సూర్య కుమార్ యాదవ్‌పై నమ్మకం ఉంచిన బీసీసీఐ కెప్టెన్సీ పగ్గాలను అతడికే అప్పగించింది. ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. ఫామ్‌లేమితో సతమతమవుతోన్న టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ గిల్‌పై వేటు వేసింది. ఇక్కడ వరకు బాగానే ఉన్నా.. టీ20 వరల్డ్ కప్ కోసం యంగ్ బ్యాటర్ రింకూ సింగ్‌ను ఎంపిక చేయడం చర్చనీయాంశంగా మారింది. రింకూ సింగ్‌ను టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేయడంపై ఎవరూ అభ్యంతరం చెప్పడం లేదు. కానీ అతడు టీ20 వరల్డ్ కప్ జట్టు ప్రణాళికలో ఉంటే స్వదేశంలో సౌతాఫ్రికాతో జరిగిన 5 మ్యాచుల టీ20 సిరీస్‌కు ఎందుకు పక్కనా బెట్టారనేదే ప్రశ్న. టీ20 వరల్డ్ కప్‌కు రింకూను పరిగణలోకి తీసుకోవాలనుకున్నప్పుడు అతడిని సౌతాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్ ఆడించాల్సిందని క్రీడా విశ్లేషకులు, సగటు క్రికెట్ అభిమాని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడిస్తే వరల్డ్ కప్‌కు ముందు అతడికి తగినంత ప్రాక్టీస్ లభించేదంటున్నారు. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు బీసీసీఐ తీరుపై సెటైర్లు వేయడంతో పాటు విమర్శలు చేస్తున్నారు. అసలు మీరు ఏంటో.. మీ విధానాలేంటో అంటూ బీసీసీఐ, సెలక్షన్ కమిటీపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా వచ్చినప్పటీ నుంచి జట్టులో అసలేం జరుగుతోందో అర్థం కావడం లేదని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

**వరల్డ్ కప్ కు టీమిండియా స్క్వాడ్:**
సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), వాషింగ్ టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, జస్ప్రీత్ బుమ్రా

## గిల్‌ను అందుకే తప్పించాం.. వేరు వేరు కారణాలు చెప్పిన కెప్టెన్ సూర్య, చీఫ్ సెలక్టర్ అగార్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కు టీమిండియా యువ ఓపెనర్ శుభమాన్ గిల్ పై వేటు పడింది. ఫామ్ లేక ఇబ్బందిపడుతున్న గిల్ పై సెలక్టర్లు ఎట్టకేలకు జట్టు నుంచి తప్పించారు. ఆసియా కప్ 2025 నుంచి గిల్ ను బలవంతంగా ఓపెనర్ గా కొనసాగించారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా, ఇటీవలే సౌతాఫ్రికా సిరీస్ లలో విఫలమైనప్పటికీ గిల్ కు వరుస ఛాన్స్ లు ఇచ్చారు. శాంసన్ లాంటి ఆటగాడిని తప్పించి గిల్ ను జట్టులో కొనసాగించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. నమ్మకంతో ఎన్ని అవకాశాలు ఇచ్చినా గిల్ విఫలమవుతూ జట్టుకు భారంగా మారాడు.
వైస్ కెప్టెన్ గా గిల్ జట్టులో కొనసాగడంతో అతన్ని తప్పించలేని పరిస్థితి. శుభమాన్ ను వరల్డ్ కప్ నుంచి ఎందుకు తప్పించారో టీంఇండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చారు. గిల్ ను తప్పించడంపై ఇద్దరూ వేరు వేరు కారణాలు చెప్పారు. కెప్టెన్ సూర్య మాట్లాడుతూ.. "మాకు ఓపెనర్ గా వికెట్ కీపర్ ఉంటే బాగుందని భావించాం. కిషన్ వికెట్ కీపర్ తో పాటు ఓపెనర్ గా చేయగలడు". అని సూర్య అన్నాడు.
అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. "గిల్ ఎలాంటి క్వాలిటీ ప్లేయర్ అనే విషయం మనకు తెలుసు. కానీ అదే సమయంలో అతను పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నాడు. దురదృష్టవశాత్తు చివరి వరల్డ్ కప్ లోనూ గిల్ కు స్థానం దక్కలేదు. అప్పుడు వేరు వేరు కాంబినేషన్ లతో వెళ్లాల్సి వచ్చింది. 15 మంది స్క్వాడ్ లో ఎవరో ఒకరు మిస్ అవ్వాలి. ఈ సారి గిల్ వంతు వచ్చింది". అని అగార్కర్ చెప్పుకొచ్చారు. టీ20 వైస్ కెప్టెన్ గా కొనసాగుతున్న శుభమన్ గిల్ ఫామ్ ఇండియాను కలవరపెడుతోంది. ఆసియా కప్ నుంచి గమనిస్తే గిల్ ఒక్కసారి కూడా హాఫ్ సెంచరీ మార్క్ అందుకోలేకపోయారు. కాన్‌బెరాలో తొలి టీ20లో మాత్రమే కెప్టెన్ సూర్యతో కలిసి కాస్త మెప్పించాడు. ఆ తర్వాత నాలుగో వన్డేలో 46 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో కేవలం 4 పరుగులే చేసి పెవిలియన్ కు చేరాడు. అడపాదడపా ఇన్నింగ్స్ లు తప్పితే గిల్ పెద్దగా రాణించడం లేదు. గిల్ చివరి 15 ఇన్నింగ్స్ లు చూసుకుంటే 20(9), 10(7), 5(8), 47(28), 29(19), 4(3), 12(10), 37లి(20), 5(10), 15(12), 46(40), 29(16), 4(2), 0(0), 28(28) ఇలా ఉన్నాయి. కేవలం 3 సార్లు మాత్రమే 30 పరుగుల మార్క్ అందుకున్నాడు. సౌతాఫ్రికాపై జరిగిన రెండో టీ20లో తొలి బంతికే డకౌటయ్యాడు. మూడో టీ20లో 28 పరుగులు చేసినా 28 బంతులు తీసుకున్నాడు. దీంతో గిల్ స్థానంలో శాంసన్ కు ఛాన్స్ ఇవ్వాలనే డిమాండ్స్ గట్టిగా వినిపించాయి.

## రెండేళ్ల తర్వాత జట్టులోకి: ఇషాన్ కిషాన్ సెలక్షన్ వెనుక రెండు ప్రధాన కారణాలు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కోసం ప్రకటించిన టీమిండియా స్క్వాడ్ లో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషాన్ స్థానం సంపాదించాడు. బీసీసీఐ శనివారం (డిసెంబర్ 20) ప్రకటించిన 15 మంది స్క్వాడ్ లో కిషాన్ కు చోటు దక్కింది. సౌతాఫ్రికా సిరీస్ ముందు వరకు కిషాన్ వరల్డ్ కప్ సన్నాహాల్లో లేకపోయినా ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతంగా ఆడి జట్టులోకి వచ్చాడు. 2023 నవంబర్ లో చివరిసారి టీమిండియా తరపున ఆడిన ఈ జార?ండ్ వీరుడు రెండేళ్ల తర్వాత జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. కిషాన్ జట్టులోకి రావడంతో ఫామ్ లో లేని గిల్ పై వేటు తప్పలేదు. నిన్నటివరకు వైస్ కెప్టెన్ గా కొనసాగిన గిల్.. ఒక్కసారిగా జట్టులో చోటు కోల్పోతే మరోవైపు కిషాన్ అనూహ్యంగా జట్టులోకి వచ్చాడు. కిషాన్ స్క్వాడ్ లో ఉండడానికి ఖచ్చితంగా అర్హుడు. వీటికి రెండు కారణాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**1) ఇన్నింగ్స్ ఓపెన్ చేయగలడు:**
ఇషాన్ కిషన్ ఓపెనర్ కావడం అతనికి అడ్వాంటేజ్. ప్రస్తుతం టీమిండియాలో గిల్ ఫామ్ లో లేకపోవడంతో సంజు శాంసన్ కు బ్యాకప్ ఎవరనే ప్రశ్నకు కిషాన్ రూపంలో సమాధానం దొరికింది. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో కిషాన్ దుమ్ములేపాడు. ఈ టోర్నీలో మొత్తం 57.44 యావరేజ్ తో 517 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ దాదాపు 200 ఉండడం విశేషం. జార?ండ్ తరపున ముస్తాక్ అలీ ట్రోఫీ ఫైనల్లో చెలరేగి ఆడాడు. గురువారం (డిసెంబర్ 18) పూణే వేదికగా మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో హర్యానాపై బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం 45 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ ఇన్నింగ్స్ లో 6 ఫోర్లతో పాటు ఏకంగా 10 సిక్సర్లు ఉన్నాయి.

**2) వికెట్ కీపింగ్ చేయగలడు:**
వికెట్ కీపర్ కావడం కిషాన్ కు మరో అడ్వాంటేజ్. టీమిండియాలో ఫామ్ లో ఉన్న వికెట్ కీపర్ లిస్ట్ చూసుకుంటే సంజు శాంసన్ ఒక్కడే కనిపిస్తున్నాడు. జితేష్ శర్మను నిలకడ లేదు. ధృవ్ జురెల్ ఉన్నప్పటికీ దూకుడుగా ఆడలేడనే పేరుంది. పంత్ గాయాలతో సతమవుతున్నాడు. అదే సమయంలో ఇషాన్ కిషాన్ దేశవాళీ క్రికెట్ లో సత్తా చాటి వీరందరికీ చెక్ పెట్టాడు. గతంలో టీమిండియాకు ఆడిన అనుభవం ఇషాన్ కు ఉంది. సంజు శాంసన్ గాయపడితే వికెట్ కీపర్ గా ఓపెనింగ్ చేయగలడు. ఒకవేళ అభిషేక్ అందుబాటులో లేకపోతే సంజుతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభిస్తాడు. ఇలా టాపార్డర్ లో రెండు విధాలుగా కిషాన్ సేవలను వాడుకోవచ్చు.

**వరల్డ్ కప్ కు టీమిండియా స్క్వాడ్:**
సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), వాషింగ్ టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, జస్ప్రీత్ బుమ్రా

## దిశా పటానీ: ఎల్లే కవర్‌పై చంపు తోంది



## మాసీవ్ బ్లాక్ బస్టర్‌కు సీక్వెల్ రాబోతోంది!

మలయాళ ఇండస్ట్రీతో పాటు తమిళ, తెలుగు భాషల్లోనూ ప్రామిసింగ్ హీరోగా పేరు తెచ్చుకున్న మలయాళ యంగ్ స్టర్ దుల్కర్ సల్మాన్. మలయాళం కంటె తెలుగులోనే ఎక్కువగా పేరు తెచ్చుకున్న దుల్కర్ వరుసగా తెలుగు సినిమాల్లో నటిస్తున్నాడు. %--%మహానటి%--% సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన దుల్కర్ %--%లక్కీ భాస్కర్%--% మూవీతో మర్చిపోలేని బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో



వేసుకున్నాడు. 2024 అక్టోబర్ 31న విడుదలైన ఈ మూవీ మాసీవ్ బ్లాక్ బస్టర్ అనిపించుకుంది. వెంకీ అట్లూరి డైరెక్ట్ చేయగా ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో ఏకంగా వంద కోట్లకు మించి వసూళ్లని రాబట్టి దుల్కర్ కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది మెమరబుల్ ఫిల్మ్‌గా నిలిచిపోయింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయిన తెలుగు చిత్రాల్లో టాప్‌లో ట్రెండింగ్ అయింది. ఇప్పుడు ఈ మూవీకి త్వరలో సీక్వెల్‌ని తెరపైకి తీసుకురాబోతున్నారు. ఈ మూవీ రిలీజ్ టైమ్‌లోనే సీక్వెల్ టాక్ వినిపించింది.
అయితే దర్శకుడు వెంకీ అట్లూరి, దుల్కర్ కమిట్ అయిని ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాకే దీన్న తెరపైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేశారు. ప్రస్తుతం దర్శకుడు వెంకీ అట్లూరి హీరో సూర్యతో ఓ భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. మరో పక్క దుల్కర్ సల్మాన్ కూడా వరుసగా సినిమాలు చేస్తున్నాడు. పవన్ సాధినేనితో %--%ఆకాశంలో ఒకతార%--%, అయామ్ గేమ్ వంటి సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు తన 41వ ప్రాజెక్ట్‌గా %--%లక్కీ భాస్కర్ 2%--% చేయబోతున్నాడు.రీసెంట్‌గా ఈ సీక్వెల్‌కు సంబంధించిన చర్చల్లో దుల్కర్, వెంకీ అట్లూరి మధ్య జరిగాయని, చర్చలు పాజిటివ్‌గా సాగడంతో స్టోరీని లాక్ చేసి 2026 సెకండ్ హాఫ్‌లో సెట్స్‌పైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం సూర్యతో వెంకీ అట్లూరి ఓ మూవీ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీని వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారట.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com